Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు

The people's Vcrdict

తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహవంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్కూలేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను

• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు

ఆర్సీ ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు

8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 346 | హైదరాబాద్ | సోమవారం 02 నవంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOR



జ్ఞానేశ్ జైలుకు వెళ్లిడం పక్కా

- మోదీ, అమిత్ షాపైనా పోరాటం
- 2024 ఎన్నికల్లోనూ చట్టవిరుద్ధంగా విజయం
- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటాం: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, నవంబరు 01 (ప్రజాతీర్పు)

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ)(జఫ్తఅవట జుశ్రీవఖిఅశీఅ జశీఎఐఅంంఅశీఅవతీ శీట xఅఒఖు) జ్ఞానేశ్‌కుమార్ దిగిపోక తప్పదని, ఆయన జైలుకూ వెళ్లడం పక్కా అని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. జ్ఞానేశ్ తర్వాత తమ పోరాటం మోదీ, అమిత్ షాపైనేనని తేల్చిచెప్పారు. ఓట్ల దొంగలను వదిలిపెట్టబోమన్నారు. 'ఓట్ చోరీకి పాల్పడ్డవాళ్లు చట్టం నుంచి తప్పించుకోలేరు.ముందుగా జ్ఞానేశ్.. ఆ తర్వాత మోదీ, అమిత్ షా వంతే. వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు. ఎవరూ తప్పించుకోలేరు. మోదీ, అమిత్ షా పారిపోవాలని చూసినా ఈ దేశ ప్రజలు

-2వ పేజీలో



ఆప్‌కు ఇద్దరు ఎమ్మెల్యేల రాజీనామా

- పంజాబ్ 2027 తొలిజాబితా ప్రకటన మరుసటి రోజే పరిణామం
- కేజ్రీవాల్‌కు లేఖ రాసిన జోరామజ్రా, పఠాన్మజ్రాలు

చండీగఢ్, నవంబరు 01 (ప్రజాతీర్పు)

పంజాబ్‌లో 2027 ఎన్నికల కోసం 40 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేసిన మరుసటి రోజే ఆప్‌నకు ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు రాజీనామాలు సమర్పించారు. అధినేత కేజ్రీవాల్ తమకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నామని పంజాబ్ పటియాలాలోని సమనా నియోజకవర్గం ఎమ్మెల్యే చేతన్ సింగ్ జోరామజ్రా , సనౌర్ నియోజకవర్గం ఎమ్మెల్యే హర్మీత్ సింగ్ పఠాన్మజ్రాలు ప్రకటించారు.ఆదివారం పార్టీకి రాజీనామాలు సమర్పించిన విషయాన్ని విలేకరుల సమావేశంలో తెలిపారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి

-2వ పేజీలో

ఎమ్మెల్సీ ఎన్నికల రేసు..

పోటీలో పలువురు ఆశావహులు

- సామాజిక సమీకరణలపై దృష్టి
- సవాల్‌గా మారనున్న అభ్యర్థుల ఎంపిక
- ఎవరికి వారుగా ప్రయత్నాలు
- చోటు దక్కని వారికి పార్టీ పదవులు



గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ స్థానాల భర్తీ అధికార కాంగ్రెస్ పార్టీకి కొత్త తలనొప్పి తీసుకువచ్చింది. ఈ నెల 14న మూడు స్థానాలు ఖాళీ కానుండగా, ఈ స్థానాల కోసం పలువురు పోటీ పడుతున్నారు. తమకంటే తమకే ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని అధిష్ఠానం వద్ద పట్టుపడుతున్నారు. పార్టీ కోసం పని చేసిన వారితో పాటు, పదవుల కోసమే పార్టీలో చేరిన వారు సైతం ఈ రేస్‌లో ముందున్నారు. తమకు అవకాశం ఇవ్వకుంటే ఎవరికి ఇస్తారని అంటున్నారు.

(ప్రజాతీరు ప్రతినిధి, హైదరాబాద్)

ఈ వ్యవహారం సీఎం రేవంత్‌రెడ్డికి కొత్త తలనొప్పి తీసుకువస్తోంది. మరోపక్క సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని మూడు స్థానాలను భర్తీ చేయాలని పార్టీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ మాదిగ, బీసీ, ఓసీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చే అంశంపై చర్చ జరుగుతోంది. ఇప్పటికే పలువురు నేతలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

నేతల మధ్య తీవ్ర పోటీ..

ఖాళీ కానున్న మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. పదేళ్ల పాటు పార్టీ కోసం పనిచేసిన నేతలు ఇప్పుడు ఈ పదవులపై ఆశలు పెట్టుకున్నారు. దీంతో ఎవరికి అవకాశం దక్కుతుందనే అంశం కాంగ్రెస్ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. మూడు స్థానాల్లో ఒకటి ఎస్సీ మాదిగ సామాజికవర్గానికి కేటాయించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ రేసులో దొమ్మాటి సాంబయ్య, నాగరిగారి ప్రీతమ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. మరోవైపు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, చారుకొండ వెంకటేష్, కూడా తమ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక ఓసీ కోటాలో బ్రాహ్మణ సామాజికవర్గానికి అవకాశం కల్పించాలనే ప్రతిపాదన ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వర్గం నుంచి హార్కర వేణుగోపాల్ పేరు ప్రధానంగా వినిపిస్తుండగా.. దయాసాగర్ పేరు కూడా చర్చలో ఉంది. మరోవైపు బీసీ సామాజికవర్గం నుంచి భారీగా ఆశావహులు ఉన్నారు. పద్మశాలి వర్గానికి అవకాశం దక్కవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఈ రేసులో ఈరవత్రి అనిల్, కైలాష్ నేత, నంగిశెట్టి జగదీశ్వర్, జక్కని అనితతో పాటు మరికొందరి పేర్లు వినిపిస్తున్నాయి. యాదవ సామాజికవర్గం నుంచి చరణ్ కౌశిక్ యాదవ్, లోకేష్ యాదవ్, లింగం యాదవ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. మహిళా ప్రాతినిధ్యం కోణంలో సునీత రావు పేరు వినిపిస్తోంది. మొత్తంగా మూడు ఎమ్మెల్సీ స్థానాల భర్తీలో సామాజిక సమీకరణాలే కీలకం కానున్నాయి. పదవులు దక్కని నేతలకు ఏఐసీసీ కార్యదర్శులు, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం కల్పించే అంశం కూడా చర్చకు వస్తోంది. అయితే చివరకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరికి అవకాశం కల్పిస్తుందనేది ఉత్కంఠగా మారింది.

అసమ్మతి భయం..

కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్యం కాస్త ఎక్కువే. పదవులు దక్కని వారు పార్టీపై చివరకు అధిష్ఠానం, సీఎం అని కూడా చూడకుండా విమర్శలకు, కార్యాలయాలపై దాడులకు దిగడం తెలిసిందే. ఇప్పుడూ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ స్థానాల కోసం పలువురు పోటీ పడుతుండగా, ముగ్గురికి మాత్రమే అవకాశం ఉంది. కానీ ఆశావహుల జాబితా ఎక్కువగా ఉంది. తెరపైకి వచ్చిన పేర్లే కాకుండా తెరచాటుగా కూడా వీరంతా ఎమ్మెల్సీ స్థానం కోసం ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో వీరు ప్రభుత్వంపై, పార్టీపై తమ అసమ్మతి గళం విప్పి అవకాశం ఉందన్న భయం వెంటాడుతోంది.

కాంగ్రెస్, కాక్రోచ్‌కు చెక్!

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాదయాత్ర

- నేడు హైదరాబాద్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పాదయాత్ర
- బషీర్‌బాగ్ నుంచి మొజాంజాహీ మార్కెట్ వరకు నిర్వహణ
- భాగ్యలక్ష్మి దేవాలయాన్ని సందర్శించనున్న బీజేపీ అగ్రనేత
- రూట్‌మ్యాప్ పరిశీలించిన కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావు





హైదరాబాద్, నవంబరు 01 (ప్రజాతీర్పు)

రాష్ట్రంలో బీజేపీ చేపట్టిన 'లోక్ తంత్ర బచావో- అరాచకత హటావో'కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొననున్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ఇండియా కూటమి, కాక్రోచ్ జనతా పార్టీ చేస్తున్న

-2వ పేజీలో





మోదీ పీత్తి కొనరు.. రేవంత్ సోయా కొనరు

- రైతులను మోసం చేసిన భాజపా, కాంగ్రెస్
- ఆదిలాబాద్ రైతు గర్జన సభలో కేటీఆర్ ధ్వజం
- కేసీఆర్ అంటే కాలువలు, చెరువులు, రిజర్వాయర్లని వ్యాఖ్య
- ఏడాది ఓపిక పడితే భారాస ప్రభుత్వం వస్తుందని భరోసా

ఆదిలాబాద్, నవంబరు 01 (ప్రజాతీర్పు)

రైతులు పండించిన పత్తి పంటను సీసీఐ ద్వారా కొనుగోలు చేయించటంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, వరి ధాన్యం, సోయా పంటలను ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేయించటంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఫల్యం చెందారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు ధ్వజమెత్తారు. ప్రతి ఒక్కరి ఖాతాల్లో రూ. 15 లక్షల చొప్పున జమ చేస్తామని మోదీ, రైతులకు రూ. 15 వేల చొప్పున పెట్టుబడి సాయం చేస్తానంటూ రేవంత్‌రెడ్డి ప్రజలను నిలువునా దగా చేశారని మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరిట ప్రగల్భాలు పలికిన మోదీ కార్పొరేట్ శక్తులకు, రైతు డిక్లరేషన్ అంటూ గొప్పలు చెప్పిన రేవంత్‌రెడ్డి వారానికోసారి దిల్లీకి వెళ్లి కాంగ్రెస్‌కు ఈఎంఐలు చెల్లించటానికి ప్రాధాన్యమిస్తున్నారే తప్పితే ప్రజల బాగోగులు పట్టించుకోవటం లేదని కేటీఆర్ దుయ్యబట్టారు. ఆదిలాబాద్ డైట్ మైదానంలో ఆదివారం రాత్రి మాజీ మంత్రి జోగు రామన్న అధ్యక్షతన నిర్వహించిన భారాస రైతు గర్జన సభలో పాల్గొన్న కేటీఆర్

-2వ పేజీలో

మోదీ గద్దె దిగక తప్పదు



న్యూఢిల్లీ, నవంబరు 01 (ప్రజాతీర్పు)

- మన నినాదాలకు అమిత్‌షా గుండెలదరాలి
- రాంలీలా మైదానం సందేశాన్ని గ్రామాల్లోకి తీసుకెళ్లాలి
- ర్యాలీకి ముందు కార్యకర్తలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

లరాంలీలా మైదానంలో కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటున్న దీక్షతో నరేంద్రమోదీ గద్దె కూలక తప్పదు. ఆయన గుజరాత్‌కు వెళ్లక తప్పదు' అని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. 'మన రాష్ట్రం నుంచి 15 వేల మందిని దిల్లీకి తీసుకురావాలని.. తెలంగాణ బలాన్ని, గళాన్ని ఇక్కడ వినిపించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

-2వ పేజీలో

మోదీ పత్తి కొనరు.. రేవంత్ సోయా కొనరు

(మొదటి పేజీ తరువాయి)

భాజపా, కాంగ్రెస్‌లపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. “కేసీఆర్ అంటేనే కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు. పదేళ్ల భారాస పాలనలో తెలంగాణ అన్నపూర్ణగా ఎదిగింది. రైతులు పండించిన పంటల కొనుగోళ్లలో ఇబ్బందులు రాలేదు. విద్యుత్తు సమస్య తలెత్తలేదు. రైతుబంధు, రైతు బీమా చక్కగా అమలయ్యాయి. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టు, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి నిర్మించిన ఆదిలాబాద్ జిల్లాలోని చనాఖ-కోర్ట బ్యారేజీల కల సాకారమయ్యాయి. గుండెనిండా తెలంగాణ అస్తిత్వంతో కేసీఆర్ 70 లక్షల మంది ఖాతాల్లో రూ. 73 వేల కోట్ల రైతుబంధు సొమ్ము వేశారు. సింగరేణిని లాభాల్లో నడిపారు. కానీ వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట 34 హామీలిచ్చిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఎల్‌నినో సాకు చూపి వ్యవసాయం చేయాలంటే రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలంటున్నారు.సింగరేణిలో 70 మిలియన్ టన్నుల బొగ్గు కుంభకోణం చేసి సంస్థను దివాలా తీయించారు. కరెంటు ఇవ్వటం లేదు. కాళేశ్వరం నీటిని తోడి పోయవచ్చని విశ్రాంత ఇంజినీర్లు లేఖ రాస్తే.. వారిని చర్లపల్లి జైల్లో పెట్టాలంటూ దూషించారు. లేని ఎల్‌నినోను తెరపైకి తెచ్చి రేవంత్‌రెడ్డి బాధ్యతలను తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. గోదావరి నుంచి లక్ష క్యూసెక్కుల



నీరు సముద్రం పాలవుతోంది. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు 730 కి.మీ. దూరంలో ఉన్న కుప్పం ప్రాంతానికి గోదావరి నీళ్లు తరలించుకుపోతే, రేవంత్‌రెడ్డి తన సొంత జిల్లా పాలమూరుకు నీళ్లు ఇప్పించుకోలేకపోయారు. ఆదిలాబాద్‌లోని భాజపా ఎంపీ, ఎమ్మెల్యే అక్రమాల వెనక రేవంత్‌రెడ్డి హస్తం ఉంటే.. రేవంత్‌రెడ్డి అక్రమాల వెనక నరేంద్రమోదీ మౌనం ఉంది. రైతులెవరూ అధైర్యపడొద్దు. ఏడాది ఓపిక పడితే మళ్లీ భారాస ప్రభుత్వం వస్తుంది. ఈ గర్జన సభతో రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు నిధులు వేస్తుందని భావిస్తున్నా. లేకపోతే రాష్ట్రమంతటా సభలు నిర్వహించి ప్రభుత్వంపై యుద్ధం చేస్తాం” అని కేటీఆర్ ప్రకటించారు.

అంతకుముందు ఆయన నేరడిగొండ, తలమడుగు మండలాల్లో పర్యటించారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న నలుగురు రైతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, రిమ్స్ ఆసుపత్రిలో ఏసీ ప్రమాదంలో మరణించిన అయిదుగురు చిన్నారుల కుటుంబాలకు రూ. లక్ష చొప్పున కేటీఆర్ ఆర్థిక సాయం చేశారు. ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భార్గవ్ దేశ్‌పాండేను కేటీఆర్ భారాసలోకి స్వాగతించారు. సభలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యేలు అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, బాల్క సుమన్ తదితరులు మాట్లాడారు.

మోదీ గద్దె దిగక తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నించారు. రైల్వేశాఖ ఆఖరి నిమిషం వరకు రైళ్లు ఇస్తామని చెప్పి.. మాట తప్పింది. రైళ్లను ఆపగలిగారు కానీ.. తెలంగాణ నుంచి వచ్చి దిల్లీలో కదం తొక్కిన వేల మందిని ఆపగలిగారా? ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌లు మన సంకల్పాన్ని అడ్డుకోగలిగారా? తెలంగాణ బలం, గళం ముందు వారు తలవంచక తప్పలేదు. నరేంద్రమోదీ.. మీ ఐటీ, ఇంటెలిజెన్స్ బిల్డింగ్‌ల నుంచి ఒక వీడియో తీయండి.. ఆనాడు రావణుడిని సంహరించే సమయంలో రాముడికి తోడుగా వానరసైన్యం లంకపై కదం తొక్కిన మాదిరే.. మా తెలంగాణ సైన్యం రావణుడైన నరేంద్రమోదీని ఓడించడానికి దిల్లీకి వచ్చింది. ఇక విజయం సాధించేవరకు విశ్రమించబోమని' సీఎం పేర్కొన్నారు.దిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన ర్యాలీ కోసం విచ్చేసిన తెలంగాణ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలకు తెలంగాణ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఉదయం దిశానిర్దేశం చేశారు. నవంబరు 2న హైదరాబాద్‌కు రాబోయే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు గుండెలు అదిరేలా కాంగ్రెస్ కార్యకర్తల నినాదాలు వినిపించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు 'ఓట్ బచావో- దేశ్ బచావో చలో దిల్లీ' కార్యక్రమాన్ని విజయంతం చేసి మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పేర్కొన్నారు.“బ్రిటిషర్ల మీద పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ.. దేశంలో ప్రజాస్వామ్యం ఉండాలని, ప్రజా ప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియ ఉండాలని నిర్ణయించింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ కృషితో.. పీడిత, బడుగు బలహీన వర్గాలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, మహిళలు, యువత ఓటు ద్వారానే ప్రజాప్రతినిధులను ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలన్న సంకల్పంతో.. 31 కోట్ల మంది జనాభాకు ఓటు హక్కు కల్పించారు. ఇప్పుడు ప్రధాని కులాలు, మతాలు, ప్రాంతాలు, భాష పేరుతో 'విభజించు-పాలించు' విధానాన్ని అమలు చేస్తున్నారు. 2024 ఎన్నికల్లో భాజపాకు 400 లోక్‌సభ స్థానాలు వస్తే.. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని, రిజర్వేషన్లను తొలగించాలని.. ఆడపడుచులు, ఆదివాసీలు, గిరిజనుల ఓటు హక్కును తీసేయాలని కుట్ర చేశారు. దీన్ని దేశ ప్రజలు గమనించి నాడు భాజపాకు బుద్ధి చెప్పారు. ఆనాటి నుంచి దళితులు, ఆదివాసీలు, ఆడపడుచులపై కక్ష పెంచుకున్న మోదీ.. జ్ఞానేశ్ కుమార్ అనే వ్యక్తిని ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమించి, ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటును తొలగించే ప్రక్రియ చేపట్టారు. ఇప్పటి వరకు 13.5 కోట్ల ఓట్లు తొలగించారు. రాబోయే రోజుల్లో ఇది 20 కోట్లకు పెరిగే ప్రమాదముంది.దాదాపు దేశంలోని 15- 20 శాతం ఓట్లను తొలగించడం ద్వారా భాజపా మళ్లీ అధికారంలోకి రావాలన్న కుతంత్రం పన్నింది. దిల్లీలో నరేంద్రమోదీ కుర్చీని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని అడ్డుకోవడానికే 'ఓట్ బచావో- దేశ్ బచావో' పేరిట ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కులను కాపాడటం కోసం ఏడాదిగా రాహుల్‌గాంధీ చేస్తున్న పోరాటం చివరి అంకానికి చేరుకుంది. రాంలీలా మైదానంలో భారీ ర్యాలీతో భాజపా ప్రభుత్వ పునాదులు కదులుతాయి. మీరంతా



తెలంగాణ బలం కనిపించేలా చేయాలి. ప్రారంభం నుంచి చివరి వరకు సభలో కూర్చొని అక్కడిచ్చే సందేశాన్ని తీసుకొని మన గ్రామాలకు వెళ్లాలి. మనలాంటి కార్యకర్తలే కాదు.. మేధావులు, ప్రొఫెసర్లు ప్రజాస్వామ్యానికి పొంచి ఉన్న ప్రమాదంపై నిరసన తెలపడానికి వచ్చారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రక్రియలో ముందు భాగాన నిలబడి, ఆనాడు తెలంగాణ ఉద్యమాన్ని ఎలా నడిపించారో.. నేడు ఓట్ బచావో కార్యక్రమాన్ని వారు ముందుండి నడపాలని ప్రొఫెసర్ కోదండరాంను కోరుతున్నాను. ఈ ర్యాలీకి వచ్చిన ఆయనకు ధన్యవాదాలు” అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలి

పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. “రెండు వేల కిలోమీటర్ల నుంచి నానా కష్టాలు పడి రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచడానికి దిల్లీ వచ్చిన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ధన్యవాదాలు. దేశంలోని క్లిష్ట పరిస్థితుల దృష్ట్యా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ చేస్తున్న ప్రజా యుద్ధంలో తెలంగాణ సీఎం అధ్వర్యంలో రాష్ట్ర నాయకులు, కార్యకర్తలంతా వచ్చి భాగస్వాములమయ్యాం. రాంలీలా మైదానంలో ఖర్గే, రాహుల్ గాంధీ, ఇండియా కూటమి నాయకులు ఇచ్చే సందేశం విని ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు. రాష్ట్రం నుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వారిన ుద్దేశించి ప్రసంగించారు. జిల్లాల నుంచి వచ్చిన వారిని ఆయా డీసీసీ అధ్యక్షులు పర్యవేక్షించారు. భవన్‌లో సీఎం ప్రసంగం అనంతరం.. కార్యకర్తలంతా వారి పర్యవేక్ష కుల తో కలిసి రాంలీలా మైదానంలో ర్యాలీకి తరలి వెళ్లారు.

అగ్రనేతలతో కలిసి ర్యాలీకి సీఎం..

సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన అనంతరం.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి చేరుకున్నారు. అక్కడి నుంచి ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, ఇండియా కూటమి నేతలు ఫరూఖ్ అబ్దుల్లా, అఖిలేశ్ యాదవ్, మమతా బెనర్జీ, తేజస్వీ యాదవ్, మెహబూబా ముఫ్తీ, సంజయ్ రౌత్‌లతో కలిసి ఓపెన్ టాప్ జీపులో రాంలీలా మైదానానికి చేరుకున్నారు.

ఈసీ స్వతంత్రతను కోల్పోయింది: భట్టి

రాంలీలా మైదానం వద్ద ఉప ముఖ్యమంత్రి భట్టి, గిడుగు రుద్రరాజు, వీహెచ్

ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఈసీ స్వతంత్రతను కోల్పోయి మోదీ ప్రభుత్వ అభిప్రాయాలకు అనుగుణంగా పనిచేస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఆదివారం దిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. “ఓటు చోరీకి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని, ప్రజల ఓటుహక్కును కాపాడటానికి చేస్తున్న పోరాటంలో పాల్గొన్న వారందరి కృషి చిరస్థాయిగా నిలిచిపోతుంది. భాజపాకు వ్యతిరేకంగా ఉన్న పార్టీలకు అనుకూలమైన వారి ఓట్లను సర్ పేరుతో తొలగించడాన్ని మేం ప్రశ్నిస్తున్నాం. ఓటుతో ప్రభుత్వాలను ఎన్నుకునే హక్కును డా.బీఆర్ అంబేడ్కర్ అందిస్తే.. దాన్ని తొలగించాలని కుట్ర పన్నడం దారుణం' అని పేర్కొన్నారు.

కాంగ్రెస్ కృషి వెలకట్టలేనిది

-పొన్నం ప్రభాకర్

మనం ప్రజాస్వామ్యాన్ని కాపాడే కార్యకర్తలం. రాజ్యాంగాన్ని రక్షించే కాంగ్రెస్ పార్టీ అనుచరులం. నాడు దేశ స్వాతంత్ర్య సాధనలో, తెలంగాణ ఏర్పాటులో కాంగ్రెస్ కృషి వెలకట్టలేనిది. నేడు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఓటు హక్కును కాపాడే పోరాటంలోనూ పార్టీ ముందుండి నడిపిస్తోంది. తెలంగాణ నుంచి వచ్చి దిల్లీలో మన బలాన్ని ప్రదర్శించిన కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు.

తక్షణమే సీఈసీని తొలగించాలి

-వివేక్ వెంకటస్వామి

సర్ ద్వారా పేదల ఓట్లను తొలగిస్తున్నారని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ప్రతి సభలోనూ చెబుతున్నారు. ఇటీవల ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లే అక్రమాలపై పెదవి విరిచారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ప్రధాన ఎన్నికల కమిషనర్ ఇలాంటి తప్పులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు. తక్షణమే ఆయనను తొలగించాలి.

కాంగ్రెస్, కాక్రోచ్‌కు చెక్!

(మొదటి పేజీ తరువాయి)

విమర్శలను, ఆరోపణలను తిప్పికొట్టడం లో భాగంగా సోమవారం హైదరాబాద్‌లో పాదయాత్ర చేపట్టనున్నారు. తొలుత బషీర్‌బాగ్‌లోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన తర్వాత మొజాంజాహీ మార్కెట్ వరకు 2 కి.మీ మేర ఇది కొనసాగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి.

సర్ విషయంలో కాంగ్రెస్‌తో పాటు ఇతర ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని బీజేపీ నాయకత్వం విమర్శిస్తోంది. ఈ ఆరోపణలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, తమ వాదనను బలంగా వినిపించేందుకు ఈ పాదయాత్రను వేదికగా చేసుకోవాలని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్ర కాంగ్రెస్ ఢిల్లీలో చేపడుతున్న నిరసనలకు కౌంటర్‌ను హైదరాబాద్ కేంద్రంగా ఇవ్వాలని కమలదళం భావిస్తోంది. పాదయాత్రను విజయవంతం చేయడంపై రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే శ్రేణులకు దిశానిర్దేశం చేసింది. దాదాపు లక్ష మంది పాల్గొనేలా చేయాలని సన్నాహక సమావేశాల్లో నిర్ణయించింది.

రాష్ట్రవ్యాప్తంగా యాత్రలు!

కాంగ్రెస్, కాక్రోచ్ పార్టీ చేస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ యాత్రలను చేపట్టాలని కాషాయ పార్టీ భావిస్తోంది. రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల్లోనూ ర్యాలీలు నిర్వహించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అదనంగా నిర్మల్‌లోనూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించే అవకాశాలున్నాయి. ఇదిలాఉండగా ఈ నెల 5వ తేదీన కరీంనగర్‌లో చేపట్టే పాదయాత్రకు పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా రానున్నారు.

షా షెడ్యూల్‌లో మార్పులు

అమిత్ షా రాష్ట్ర పర్యటన షెడ్యూల్‌లో మార్పులు జరిగాయి. తొలుత అనుకున్నదానికంటే ఒకగంట ముందుగానే ఆయన హైదరాబాద్ చేరుకోనున్నారు. తాజా షెడ్యూల్ ప్రకారం సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. 1:25 గంటలకు చారి?మనార్ భాగ్యలక్ష్మీ అమ్మవారి దర్శనానికి వెళ్తారు. అక్కడ పూజలు చేసిన తర్వాత 2 గంటలకు ఐటీసీ కాకతీయ హోటల్‌కు బయలుదేరుతారు. సాయంత్రం 4 గంటలకు హోటల్ నుంచి బయలుదేరి నిజాం కాలేజీ సమీపంలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి యాత్ర ప్రారంభం కానుండగా.. సుమారు గంటపాటు అంటే సాయంత్రం 4:15 నుంచి 5:15 వరకు యాత్ర కొనసాగనుంది. అనంతరం సాయంత్రం 5:15 నుంచి 5.45 గంటల వరకు ఎంజే మార్కెట్ వద్ద నిర్వహించే బహిరంగ సభలో అమిత్‌షా ప్రసంగిస్తారు. 6 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళతారు. ఇదిలా ఉండగా రిజర్వ్ సమయంలో రాష్ట్రంలోని పార్టీ ముఖ్య నేతలతో కేంద్ర హోంమంత్రి సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. షా పర్యటన నేపథ్యంలో పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తోంది.

విజయవంతం చేయాలి: కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావు

గన్‌ఫౌండ్రీ: ఆదివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి అమిత్‌షా పాదయాత్ర రూట్ మ్యాప్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం బషీర్‌బాగ్ చౌరస్తా నుంచి అబిడ్స్, ఎంజే మార్కెట్ వరకు రహదారిని పరిశీలించి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కొందరు నేతలు పార్టీని అమ్ముతున్నారు: రాజాసింగ్

అమిత్ షా పర్యటన నేపథ్యంలో బీజేపీకి గుడ్‌బై చెప్పిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలనేది కేంద్రం, అలాగే బీజేపీ కార్యకర్తల కల అని పేర్కొన్నారు. అయితే దురదృష్టం ఏంటంటే.. తెలంగాణకు చెందిన కొందరు నాయకులు పార్టీని అమ్ముతున్నారని ఆరోపించారు. పార్టీని ముంచుతున్నారని, అలాంటి వారిని గుర్తించి పక్కకు జరపాలని సూచించారు. పార్టీ బలోపేతానికి నాయకత్వ ప్రక్షాళన దిశగా అడుగులు వేయాలన్నారు.



జ్ఞానేశ్ జైలుకు వెళ్లేడం పీక్కా

(మొదటి పేజీ తరువాయి)

వదిలిపెట్టబోరు' అని ఆయన హెచ్చరించారు. రామ్‌లీలా మైదాన్ బహిరంగ సభలో రాహుల్ గాంధీ మాట్లాడారు.

3శాతం ఓట్ల తేడా వెనుక మతలబేంది?

భారత దేశ ఆత్మను, ప్రజల గొంతును చంపేందుకు మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్‌కుమార్ కలిసి భారీ కుట్ర పన్నారని.. 2024 ఎన్నికల్లోనూ ఓట్ల చోరీతోనే అధికారంలోకి వచ్చారని రాహుల్ ఆరోపించారు. ఎవరు ఏ స్థానంలో ఉన్నా.. ఎంత ఎత్తులో ఉన్నామని మురిసిపోయినా.. అందరం రాజ్యాంగం ముందు చిన్నవాళ్లేనని తెలిపారు.రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని మోదీ, అమిత్ షా చూస్తున్నారని.. అలాంటి వాళ్లను ప్రజలు విడిచిపెట్టబోరని హెచ్చరించారు. 'జ్ఞానేశ్‌కుమార్ పదవి నుంచి దిగిపోవాల్సిందే. ఆయనపై రాజద్రోహం కేసు పెట్టి జైలుకు పంపాల్సింది. ఆ టైమ్ త్వరలోనే వస్తుంది. ఆ తర్వాత మోదీ, అమిత్ షాపై పోరాడుతాం. ఎవరూ తప్పించుకోలేరు' అని తెలిపారు.మోదీ తప్పించుకోవడం లేదని అమిత్ షా అంటున్నారని.. అయితే మోదీ వెళ్లాలనుకున్నా తాము వెళ్లనివ్వబోమని ఆయన అన్నారు. 'మోదీజీ, అమిత్ షాజీ.. కాస్కోండి. జ్ఞానేశ్‌కుమార్ తర్వాత మీపైనే మా పోరాటం. మీరు చేసిన ఓటు చోరీకి చట్టపరమైన చర్యలు తప్పవు' అని మండిపడ్డారు. 'జ్ఞానేశ్‌కుమార్ చేసింది సాధారణ ద్రోహం కాదు.. దేశద్రోహం, రాజద్రోహం.ఓట్ల చోరీని ఆయన ముందుండి నడిపించారు. ఆయన ఆ పనిచేయకపోతే ఇప్పుడు ప్రధానిగా మోదీ, హోంమంత్రిగా అమిత్ షా ఉండేవారు కాదు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా, ఓటర్ల జాబితాలను తారుమారు చేయడం ద్వారా ఓట్ల చోరీకి పాల్పడ్డారు. ఆ ఎన్నికల తర్వాత 13.50 కోట్ల మంది ఓటర్ల పేర్లను తొలగించారు. అంటే.. మొత్తం ఓటర్లలో 15 శాతం మంది ఓటర్లను తీసేశారు. ఆ ఎన్నికల్లో ఎన్డీయేకు, ఇండీ కూటమికి మధ్య వచ్చిన ఓట్ల తేడా మూడు శాతమే. చట్టవిరుద్ధంగా ఎన్డీయే అధికారంలోకి వచ్చింది. ఇది మేం చెప్పడం లేదు.. ఎన్నికల సంఘం లెక్కలే చెప్తున్నాయి' అని ఆయన పేర్కొన్నారు.

ఇద్దరు ముగ్గురి చేతుల్లో దేశ సంపద..

దేశ సంపదను ఇద్దరు ముగ్గురి చేతుల్లో మోదీ సర్కార్ తాకట్టు పెట్టిందని.. అందులో అంబానీ, అదానీ బాగుపడితే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఆ ఇద్దరు ముగ్గురు లక్షల కోట్ల రుణాలను మాఫీ చేస్తూ.. పేదల లోన్లను మాత్రం ఒక్క ఈఎంఐ కట్టకపోయినా జైల్లో వేస్తున్నదని దుయ్యబట్టారు. 'అంబానీ, అదానీ ఆమ్దానీ బాగుంటే చాలన్నదీ మోదీ ఆలోచన. విద్య, వైద్యం, ట్రాన్స్‌పోర్ట్, ఎయిర్‌పోర్ట్, విద్యుత్.. ఇలా అన్ని సంస్థలను వారికి ధారాదత్తం చేస్తున్నారు' అని ఆరోపించారు.అన్ని వ్యవస్థల్లో ఆర్ఎస్ఎస్ ఆధిపత్యం పెరిగిపోయిందని.. ప్రశ్నించేవాళ్లపైకి ఈడీ, సీబీఐ వంటి రాజ్యాంగ బద్ధ సంస్థలను ఉసిగొల్పుతున్నారని మండిపడ్డారు. 'ఆ ఇద్దరు ముగ్గురి ఆస్తులు లెక్కలేనంతగా పెరిగిపోయాయి. దేశ యువతకు మాత్రం ఉద్యోగాల్లేవ్.. రైతులు పండించి పంటకు గిట్టుబాటు దక్కడం లేదు' అని అన్నారు. దేశాన్ని, దేశంలోని ప్రతి ఒక్కరిని ప్రేమించడమే తమ తత్వమని.. ఏ ఒక్కరినీ ద్వేషించబోమని రాహుల్ గాంధీ తెలిపారు. 'మాకు వ్యక్తిగతంగా ఎవరూ శత్రువులు లేరు.. ఉండరు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్‌కుమార్‌ను కూడా మేం ప్రేమిస్తాం. వారు చేస్తున్న మోసాలకు మాత్రం శిక్ష పడాల్సిందే. ప్రేమే మా తత్వం.. అహింసే మా మార్గం. విద్వేషాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని' అని వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ఖూనీ చేయాలని బీజేపీ చూస్తున్నదని, వాటిని కాపాడుకోవడమే తమ లక్ష్యమని రాహుల్ తెలిపారు. 'దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ధ్వంసం కానివ్వబోం. ప్రశ్నించే ప్రజల గొంతులను మూగబోనివ్వం. ఎంత అధికారం, డబ్బు ఉన్నా రాజ్యాంగం కంటే ఎవరూ గొప్పవారు కాదు' అని పేర్కొన్నారు. 'శివతాండవంలో ఎవరైనా పాల్గొనవచ్చు. చిన్నా పెద్ద అనే తేడా ఉండదు. అలాంటి దేశాన్ని మేం కోరుకుంటున్నాం. ప్రేమను పంచే దేశం కావాలి' అని ఆయన తెలిపారు.

వాళ్లను రాముడూ క్షమించడు: అఖిలేశ్

బీజేపీ నేతలను శ్రీరాముడు కూడా క్షమించబోడని సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ అన్నారు. 'ఓట్ చోరీకి తెగబడ్డారు. చందా చోరీకి పాల్పడ్డారు. శ్రీరాముడు కూడా వాళ్లను క్షమించడు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఉత్తరప్రదేశ్‌లో ఊదరగొట్టారు.. ప్రజలు వాళ్లను మొన్న వారణాసి ఎన్నికల్లో డబుల్ జీరో చేశారు. ఇక కేంద్రంలోనూ జరగబోయేది అదే' అని పేర్కొన్నారు.

అయోధ్య విరాళాల కుంభకోణాన్ని ఆయన ప్రస్తావిస్తూ చందా చోరీకి బీజేపీ పాల్పడిందని దుయ్యబట్టారు. 'బీజేపీ నేతలు మాత్రమే ఈ దేశంలో పౌరులుగా, ఓటర్లుగా ఉండాలన్నది ఆ పార్టీ ఉద్దేశం. ఇతరులకు ఓటు హక్కు ఉండొద్దని కుట్రలు చేస్తున్నది' అని మండిపడ్డారు. యూపీలో కూడా హిందువుల ఓట్లు పోయాయని ఇప్పుడు అక్కడి బీజేపీ నేతలే అంటున్నారని.. దీన్ని బట్టి ఓట్ చోరీ జరిగిందో లేదో వాళ్లే చెప్పాలని అన్నారు.

ఆప్‌కు ఇద్దరు ఎమ్మెల్యేల రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

రాజీనామా చేస్తున్నానని అరవింద్ కేజ్రీవాల్‌కు ఓ లేఖ రాసినట్లు హర్మీత్ సింగ్ తెలిపారు. సోషల్ మీడియా పోస్ట్‌లో పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు చేతన్ సింగ్ ప్రకటించారు.2027లో జరగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో శనివారం ఆప్ 40మంది సిట్టింగ్ అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తొలిజాబితాలో తమ పేర్లు లేకపోవడంతో ఇద్దరు ఎమ్మెల్యేలు అలకబూనారు. పఠాన్మజ్రా గతంలో సొంత ప్రభుత్వ తీరుపైనే పలు ప్రశ్నలు సంధించగా ఉద్రిక్తతలకు దారి తీసి న్యాయపరమైన చిక్కులను ఎదుర్కొన్నారు.లైంగికదాడి కేసు కూడా ఈయనపై నమోదై జైలుకు వెళ్లి ప్రస్తుతం బెయిల్‌పై బయటికి వచ్చారు. ఈయన రాజీనామాకు ఇది ఒక కారణమై ఉంటుందని భావిస్తున్నారు. ఎన్నికల సన్నాహాల నేపథ్యంలో సమనా నియోజకవర్గానికి తనను సంప్రదించకుండా ఇన్‌చార్జీగా మాజీ మంత్రి సుర్జీత్ షింగ్ రఖ్రాను నియమించడంతో జోరామజ్రా రాజీనామా చేసినట్లుగా భావిస్తున్నారు. పంజాబ్‌లోని 117 అసెంబ్లీ స్థానాలకు గాను 2022లో ఆప్ 92 స్థానాలను గెలుచుకొని భారీ విజయాన్ని నమోదు చేయగా, కాంగ్రెస్ 18, బీజేపీ రెండు సీట్లను మాత్రమే గెలుచుకుంది.



విధుల పట్ల నిర్లక్ష్యం.. కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సస్పెండ్

- అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు.. ఆసుపత్రి సిబ్బంది నిర్వహణలోనూ లోపాలు

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) నవంబర్ 01

కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. సునీతారాణిని విధుల పట్ల నిర్లక్ష్యం, పరిపాలనా పర్యవేక్షణలో వైఫల్యం, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం వంటి కారణాలతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అక్టోబర్ 31న కోరుట్ల ఏరియా ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్‌కు సూపరింటెండెంట్ ముందస్తు అనుమతి లేకుండా విధులకు హాజరు కాలేదని గుర్తించారు. అదే సమయంలో ఆసుపత్రిలో పనిచేసే సిబ్బందిలో దాదాపు సగం మందికి ఒకేసారి సెలవులు మంజూరు కావడంతో పరిపాలనా పర్యవేక్షణకు ఆటంకం కలగడంతో పాటు రోగులకు నిరంతర వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఏర్పడినట్లు సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ లోపాలను తీవ్రంగా పరిగణించిన కలెక్టర్, క్రమశిక్షణ చర్యలు పూర్తయ్యే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు డాక్టర్ సునీతారాణిని సస్పెన్షన్‌లో ఉంచాలని ఆదేశించారు. సస్పెన్షన్ కాలంలో జిల్లా కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ఆమె ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.



కరువు పరిస్థితుల నేపథ్యంలో పొదుపు పాటించాలి

- నీరు, విద్యుత్‌తో పాటు నిత్యావసర వస్తువులను వృథా చేయవద్దు: కృషి యూత్ అసోసియేషన్

(ఇమ్రాన్ జోహ్రా, ప్రజాతీర్పు, కరీంనగర్) నవంబర్ 01

వర్షాభావ పరిస్థితులు, రానున్న కరువు ముప్పును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ నీరు, విద్యుత్‌తో పాటు నిత్యావసర వస్తువులను పొదుపుగా వినియోగించాలని కృషి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్‌లోని రేకుర్తి శాతవాహన యూనివర్సిటీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా వద్ద అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాల ద్వారా బాటసారులకు పొదుపు ఆవశ్యకతను వివరించారు. నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకే వినియోగించాలని, విద్యుత్‌ను పొదుపుగా వాడాలని, కూరగాయలు, నిత్యావసర వస్తువులను వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కృషి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, వర్షాలు కురవని పరిస్థితుల్లో నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ నీరు, విద్యుత్, ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువులను మితంగా వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృషి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు బండారి చంద్రయ్య, దుర్గం లింగమూర్తి, దుర్గం శ్రీనివాస్, దుర్గం శేఖర్, బోర్లకుంట రేవంత్, బండారి రమేష్, దుర్గం సాయికుమార్, డి. శ్యాంసుందర్, సత్యనారాయణ, వేణుగోపాల్ పాల్గొన్నారు.

డంపుయార్డు కోసం గతంలో కేటాయించిన16 కోట్లు ఏమైనవి

- గతంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి
- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్

కరీంనగర్ నవంబర్ 01)



కరీంనగర్ లోని డంపింగ్ యార్డ్ లో చెత్తను తొలగించడానికి గత ప్రభుత్వ హయాంలో అప్పటి మేయర్,రాష్ట్ర మంత్రి డంప్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం 16 కోట్ల రూపాయలతో టెండర్లు పిలిచి మిషనరీని తెప్పిచ్చి వారం రోజులు గడవకముందే దాన్ని మూసివేసారని ఆ 16 కోట్ల రూపాయలు ఏమై పోయాయో ప్రభుత్వం,అధికారులు విచారణ జరిపించి ప్రజలకు వివరించాలని పైడిపల్లి రాజు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ బయో మైనింగ్ కోసం 17.5 కోట్లతో టెండర్లు పిలవడానికి స్వాగతిస్తున్నామని గతంలో జరిగిన అవకతవకలపై నిధుల దుర్వినిగంపై చర్యలు చేపట్టాలని గత బిఆర్ఎస్ పాలనలో 16 కోట్లతో రెండు లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను బయోమైనింగ్ చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేశారని ఆయన ఆరోపించారు. డంపింగ్ యార్డులో చెత్త దహనంతో వచ్చే కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొత్తగా చేపట్టే బయో మైనింగ్ పనులు కేవలం టెండర్లకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పూర్తి చేయాలని ఆయన కోరారు. నిధులు దుర్వినియోగం కాకుండా పనులపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ చేయాలని డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని పైడిపల్లి రాజు ప్రభుత్వాన్ని కోరారు.

కర్ణాటకలో ఆర్టీసీ చార్జీల బాదుడు

కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ ప్రజలపై మరో బాదుడుకు సిద్ధమైంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఆర్టీసీ బస్సు చార్జీలు ఈనెల 5 నుంచి పెరుగుతాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి బైరతి సురేశ్ ఆదివారం వెల్లడించారు. ఏడాదిలో ప్రభుత్వం ఐదుసార్లు డీజిల్ ధరలను పెంచడంతో నాలుగు కార్పొరేషన్లకు రూ.2 వేల కోట్ల నష్టం వచ్చిందన్నారు. ఇప్పటికే సంస్థలు రూ.9,000 కోట్ల నష్టాలలో కూరుకుపోయి ఉన్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో టికెట్ చార్జీలు తప్పక పెంచాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన పేర్కొన్నారు. ధరలు పెంచే అధికారాన్ని ముఖ్యమంత్రి రవాణా శాఖకే అప్పగించిన క్రమంలో గత వారం మంత్రివర్గం సమావేశమై బస్ చార్జీల పెంపుపై చర్చించిందని తెలిపారు.

గిరిజనుల ఆరాధ్య దైవం కుమ్రంభీమ్ పోరాటం స్ఫూర్తిదాయకం





- గిరిజనుల హక్కుల పరిరక్షణ, జిల్లా అభివృద్ధికి అందరి సమన్వయంతో కృషి
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్)

నవంబర్ 1

గిరిజనుల హక్కుల పరిరక్షణతో పాటు విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు తదితర రంగాల అభివృద్ధికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కుమ్రంభీమ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ– ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, డిసిపి ఎ.భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఇన్చార్జి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1940లో కుమ్రంభీమ్ చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, జల్ – జంగల్ – జమీన్ నినాదంతో గిరిజనుల నీరు, అడవి, భూమిపై హక్కుల కోసం పోరాడారని తెలిపారు. జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయని, విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతోందని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరయ్యేలా, మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలలో నాణ్యమైన విద్య అందించడం ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్నామని, అదే తరహాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలను విద్యా ప్రమాణాలలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని, లక్షెట్టిపేట సామాజిక ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రతిరోజు వందల మంది వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలో అత్యాధునిక వైద్య పరికరాలు, మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తున్నామని, వెంటిలేటర్లు, మానిటర్లు, ల్యాపరోస్కోపీ వంటి ఆధునిక వైద్య పరికరాలను సమకూరుస్తున్నామని తెలిపారు. చిన్నపిల్లల వైద్య సేవలను మెరుగుపరిచేందుకు సుమారు 3 కోట్ల రూపాయలతో వెంటిలేటర్లు, ఇతర అత్యవసర పరికరాలు సమకూర్చేందుకు చర్యలు తీసుకున్నామని, అదనంగా 4 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అటవీ హక్కుల చట్టం–2006 క్రింద అర్హులైన గిరిజనులకు అటవీ హక్కుల పట్టాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నిబంధనల ప్రకారం పట్టాలు మంజూరు చేస్తామని, అధికారులు పూర్తి వివరాలతో పరిశీలన చేయాలని సూచించారు. చిన్న తరహా అటవీ ఉత్పత్తులైన పండ్లు, తేనె, వెదురు, కట్టెలు తదితర ఉత్పత్తులపై గిరిజనులకు ఉన్న హక్కులను పరిరక్షించడం అందరి బాధ్యత అని, ఈ హక్కులకు ఎక్కడైనా భంగం కలిగితే సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. టైగర్ రిజర్వ్, నేషనల్ పార్క్ పరిధిలోని గ్రామాల సమస్యలు ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని, అక్కడి ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, అటవీ ప్రాంతాలలో విద్యుత్, రహదారులు, త్రాగునీరు, పాఠశాలలు, వైద్య సదుపాయాలు కల్పించడంలో ఉన్న పరిమితుల దృష్ట్యా, గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా పునరావాసానికి ముందుకు వస్తే మెరుగైన సౌకర్యాలు అందుబాటులో వచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు తమకు అవసరమైన భూమి, పరిహారం, పునరావాస సౌకర్యాలకు సంబంధించి సముచితమైన ప్రతిపాదనలు సమర్పించాలని, న్యాయబద్ధమైన పరిహారంతో పాటు మెరుగైన నివాస స్థలం, సమగ్ర వ్యవసాయ భూమి, విద్య, వైద్యం, రహదారులు, విద్యుత్, త్రాగునీరు వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గ్రామస్తుల అంగీకారం లేకుండా ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవడం జరగదని తెలిపారు. అటవీ ప్రాంతాలలో రహదారుల నిర్మాణానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, కొన్ని రహదారులకు సంబంధించి సమస్యలు పరిష్కారమయ్యాయని, మిగిలిన ప్రాంతాలలోను నిబంధనల మేరకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అటవీ హక్కులు, రహదారులు, ఇతర సమస్యలపై గ్రామస్తులు సంబంధిత అధికారులకు నేరుగా ప్రతిపాదనలు అందించాలని సూచించారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆదివాసీ కుటుంబాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. జల్, జంగల్, జమీన్ అనే నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన కుమ్రంభీమ్ త్యాగాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి అడవి బిడ్డల హక్కులను కాపాడిన మహనీయుడు అని తెలిపారు. కుమ్రంభీమ్ ఆశయాలను భావితరాలకు తెలియజేస్తూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని తెలిపారు. ఆదివాసీ కుటుంబాలకు శాశ్వత ఆదాయ మార్గాలు కల్పించేందుకు అటవీ శాఖ అధికారులతో చర్చించి సుమారు 200 కుటుంబాలకు ఒక్కొక్కరికి రెండు ఎకరాల చొప్పున ఆయిల్‌పామ్ సాగు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని, సోలార్ పంపుసెట్లు, డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్ సౌకర్యాలను కల్పించి పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. ఇటీవల మూతపడిన వసతి గృహాన్ని ఐ టి డి ఎ పి.ఓ. 39 మంది విద్యార్థులతో తిరిగి ప్రారంభించి ప్రస్తుతం 7వ తరగతి వరకు విద్య అందించడం అభినందనీయమని, వచ్చే విద్యా సంవత్సరంలో 10వ తరగతి వరకు తరగతులు విస్తరించాలని తెలిపారు. దండేపల్లి ప్రాంతంలో సుమారు 3 కోట్ల రూపాయలతో 100 మంది విద్యార్థులకు వసతి కల్పించే వసతి గృహం నిర్మాణం జరుగుతోందని, లింగాపూర్‌లో కూడా వసతి గృహం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు సుమారు 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, ఇంటర్నేషనల్ హైస్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో అన్యాయాలను ఎదుర్కొనే చైతన్యం వస్తుందని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నతంగా చదివించాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం తుది దశకు చేరుకుందని, త్వరలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. అదనంగా 50 పడకల క్రిటికల్ కేర్, ట్రామా కేర్ సేవలు ఏర్పాటు చేస్తున్నామని, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మంచిర్యాల వైద్యరంగంలో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు సుమారు 85 కోట్ల రూపాయలతో 4 లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు అనుమతులు మంజూరై, టెండర్లు పూర్తయి, పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు 2వ పంట సాగు విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సంవత్సరం 2వ పంటకు సాగునీరు అందించే పరిస్థితి లేదని, పంట వేసి నష్టపోయే బదులు ముందుగానే జాగ్రత్త పడాలని, రైతులు ప్రభుత్వ సూచనలను పాటించాలని తెలిపారు. రైతు భరోసా కింద ఎకరాకు 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, పద్మాపూర్ తదితర దేవాలయాలు, జాతర ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అటవీ ప్రాంతాలలోని దేవాలయాల అభివృద్ధి విషయంలో అటవీశాఖ నిబంధనలను గౌరవిస్తూ, భక్తులకు ఇబ్బందులు కలగకుండా, అటవీ సంపదకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని గుడిరేవు గ్రామంలో గల పద్మల్ పూరి కాకోబాయి (ఎత్మసార్) దేవస్థానాన్ని సందర్శించి దేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కుమ్రంభీమ్ విగ్రహ ఆవిష్కరణకు ముందు మండలంలోని గూడెం సమీపంలోని గోదావరి తీర ప్రాంతంలో చేపట్టిన పుష్కర ఘాట్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అమరుల ఆశయాల సాధన కోసం సమర శీల పోరాటాలు నిర్వహించుదాము

సి పి ఐ యం ఎల్ న్యూడెమోక్రసీ

(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) నవంబర్ 01



సి పి ఐ యం ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం టేకులపల్లిలోఅమర వీరుల వర్ధంతి నిర్వహించడం జరిగింది. ముందుగా అమరవీరుల స్థూపంపై సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి ఎట్టి. నరసింహారావు జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎ ఐ కె యం ఎస్) జిల్లా అధ్యక్షులు కల్తీ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎం ఎస్)జిల్లా సహాయ కార్యదర్శి భూక్యా హర్ష,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం వందేళ్ల జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేసిన అమరులకు జోహార్లు తెలియజేశారు. నేడు దేశంలో మతోన్మాద బీజేపీ దేశ ప్రజలపై పెను దాడి చేస్తుందని అన్నారు. రాజ్యాంగం ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయని అన్నారు . అమరులు ఆశించిన నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం సమరశీల పోరాటాలు నిర్వహించడమే అమరులకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు .ఈ కార్యక్రమంలో గుగులోత్ రామచంద్, మేకల వినోద్,భూక్యా నర్సింగ్,మాజీ సర్పంచ్ కీర్య,కోటిలింగం, నెల్లూరి నాగేశ్వరరావు, మంచా, మంగీలాల్,చంద్ర చారి, ఈసం పాపారావు, లింబ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే రోహిత్‌రావు జన్మదిన వేడుకలు

- మెదక్ పట్టణంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి
- నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ
- కేక్ కట్ చేసి.. టపాసులు కాల్చి సంబరాలు

మెదక్, నవంబర్ 1 (ప్రజా తీర్పు ప్రతినిధి):



మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి డాక్టర్ రోహిత్‌రావు జన్మదిన వేడుకలను ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. యువకులు, పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాందాస్ చౌరస్తా వద్ద భారీ కేక్ కట్ చేసి, టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు, పార్టీ నాయకులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని తమ అభిమానం చాటుకున్నారు.

ఘనంగా పి ఆర్ టి యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి ఆత్మీయ వీడ్కోలు సమావేశం

హాజరైన ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి.

నర్సంపేట నవంబర్ 1 ప్రజాతీర్పు ప్రతినిధి



వరంగల్ జిల్లా పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్ రెడ్డి ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నర్సంపేట రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పింగిలి. శ్రీపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో పి ఆర్ టి యు లో ముఖ్యపాత్ర పోషించిన ఈదునూరి రవీందర్ రెడ్డి తన గెలుపుకు ఎంతో కృషి చేశాడని ఆయన లేకపోతే నా గెలుపే లేదని, పిఆర్ టియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అందర్నీ తన తోబట్టులా చూసుకుంటూ తన కుటుంబంగా భావించే వ్యక్తి ఈదునూరి రవీందర్ రెడ్డి అని అన్నారు. తనపై ఈ జిల్లాలో ఎన్నో విమర్శలు ఉన్న ఆ విమర్శలు అన్ని తిప్పి కొట్టి తన విజయానికి తొలిమెట్టుగా ముందుండి పిఆర్ టియు సంస్థను బలోపేతం చేసి తన గెలుపులో భాగస్వామ్యమైన రవీందర్ రెడ్డిని ఎన్నడు మరువలేనని ఆయన తన బావి జీవితంలో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పిఆర్టియు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, స్నేహితులు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి

మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్

(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) నవంబర్ 1

పోలీసు అమరవీరుల స్ఫూర్తితో ప్రజాసేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంచిర్యాల పోలీసుల ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని డీసీపీ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీసు అమరవీరులు ప్రజల హక్కుల పరిరక్షణతో పాటు ప్రజల ధన, మాన,ప్రాణాల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని తెలిపారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా మరింత అంకితభావంతో ప్రజలకు సేవలందించాలనే ఉద్దేశంతో సంస్మరణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు పోలీసు అమరవీరులు తమ ప్రాణాలను అర్పించినట్లే, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కూడా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, అత్యవసర వైద్య పరిస్థితులు, క్లిష్టమైన శస్త్రచికిత్సల సమయంలో రక్తం ఎంతో అవసరమని, ఒకరు చేసే రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడే ప్రాణదానంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పోలీసు సిబ్బందితో పాటు యువత, ప్రజాప్రతినిధులు,



పాత్రికేయులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం,అభినందనీయమని డీసీపీ పేర్కొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అవసరమైన వారికి సకాలంలో రక్తాన్ని అందించడంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు.పోలీసు శాఖతో సమన్వయంతో రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతోమంది ప్రాణాలను కాపాడేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు.మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, రెడ్‌క్రాస్ సొసైటీ బాధ్యులు డాక్టర్ రెడ్డి,మహేందర్‌తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ డీసీపీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోదరావు, ఎస్ఐలు,మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ జై భాస్కర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సిహెచ్ మహేందర్,సీనియర్ మెంబర్ వి మధుసూదన్ రెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల ప్రెసిడెంట్ పి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ ఏవి రావు, లయన్ డాక్టర్ కే సుగుణాకర్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మంత్రి వాకిటి శ్రీహరి జన్మదిన వేడుకలు

- బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నేతృత్వంలో మంత్రిని కలిసిన ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలు

హైదరాబాద్, అక్టోబర్ 31:ప్రజా తీర్పు

తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో ముదిరాజ్ నాయకులు, కార్యకర్తలు శనివారం రాత్రి మంత్రి నివాసానికి చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హంగు, ఆర్భాటాలకు దూరంగా ఉండే మంత్రి శ్రీహరి.. తనను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు తీసుకొచ్చిన పూలదండలు, ఫ్లవర్ బొకేలను సున్నితంగా తిరస్కరిస్తూనే అందరినీ ఆప్యాయంగా పలకరించారు. వారి అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు, బాచుపల్లి మాజీ సర్పంచ్ ఆగం పాండు ముదిరాజ్ వినాయకుడి విగ్రహాన్ని మంత్రికి బహూకరించి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్, బీసీ జర్నలిస్ట్ ఫోరం కన్వీనర్ బలరామ్ ముదిరాజ్, ముదిరాజ్ నాయకులు అల్లుడు జగన్ ముదిరాజ్, శివయ్య ముదిరాజ్, జర్నలిస్ట్ పాండు ముదిరాజ్ ఏ పి ఎం యూత్ బాచుపల్లి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా నాయకులు, కార్యకర్తల సందడి నెలకొంది. మంత్రి శ్రీహరి అందరినీ ఆప్యాయంగా పలకరించడం, సాదాసీదాగా వేడుకలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

చక్రధర్ గౌడ్ ఫోన్ ట్యాపింగ్ కేసు పంజాగుట్ట నుంచి సిద్దిపేటకు బదిలీ

- వన్‌టౌన్‌లో ఎఫ్ఐఆర్ నం. 496/2026 నమోదు...
- పాత ఎఫ్ఐఆర్‌తో పోలిస్తే అదనంగా 6 సెక్షన్లు

సిద్దిపేటజిల్లా, నవంబర్ 01 ప్రజా తీర్పు

సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన గాదగోని చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫోన్ ట్యాపింగ్ ఫిర్యాదుకు సంబంధించిన కేసు హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్ నుంచి సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయింది. ఘటనాస్థల పరిధి ఆధారంగా కేసును స్వీకరించిన వన్‌టౌన్ పోలీసులు 31-10-2026న క్రైం నం. 496/2026గా నమోదు చేశారు. కొత్త ఎఫ్ఐఆర్‌లోని నిందితుల జాబితాలో క్రమసంఖ్య 1 వద్ద తన్నీరు హరీష్ రావు పేరు ఉంది. క్రమసంఖ్య 2 వద్ద మాజీ డీసీపీ రాధాకిషన్ రావు పేరుతో పాటు "ఇతరులు" అని పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన ఫోన్‌తో పాటు తన భార్య ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆరోపిస్తూ చక్రధర్ గౌడ్ 01-12-2024న ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు క్రైం నం. 1205/2024 నమోదు చేశారు. పంజాగుట్టలో తొలుత నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌తో పోలిస్తే, సిద్దిపేట వన్‌టౌన్ ఎఫ్ఐఆర్‌లో అదనంగా 6 సెక్షన్లు ఉన్నాయి. అవి భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) సెక్షన్లు 419, 420, 467, 406, సమాచార సాంకేతిక చట్టంలోని సెక్షన్లు 66జ, 66ణ.



ఢిల్లీ చేరుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు గజంగి నందయ్య...

- కాంగ్రెస్ పార్టీ 'ఓట్ బచావో - దేశ్ బచావో' కార్యక్రమానికి తరలివెళ్లిన జగిత్యాల శ్రేణులు...

(కళాశ్రీ గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్) నవంబర్ 1.

కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు ఢిల్లీలో నిర్వహించనున్న 'ఓట్ బచావో -- దేశ్ బచావో' కార్యక్రమంలో పాల్గొనేందుకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు గజంగి నందయ్య సోమవారం ఢిల్లీకి చేరుకున్నారు. జగిత్యాల నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు వీరితో కలిసి పెద్ద సంఖ్యలో హస్తినకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు గజంగి నందయ్య మాట్లాడుతూ... ∩ "దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం, ఓటు హక్కు పవిత్రతను కాపాడటం మరియు ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను సాధించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టింది."

అక్రమాలపై పోరాటమే ధ్యేయం:

ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు అని, ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే అంతిమమని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఇటీవల ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలు, ఓటర్ల జాబితాలో అక్రమాలు, ఓట్ల చోరీకి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికే ఈ పోరాటం జరుగుతోందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ వేదికగా చేస్తున్న ఈ ఉద్యమానికి మద్దతుగా జగిత్యాల నియోజకవర్గం నుంచి శ్రేణులు భారీగా తరలివచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీ సర్వేలో నిర్లక్ష్యం.. లైసెన్స్‌డ్ సర్వేయర్ లైసెన్స్ సస్పెన్షన్

(బుగ్గ కృష్ణమూర్తి శర్మ ప్రజాతీర్పు సిరిసిల్ల)



నవంబర్ 1 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియలో భాగంగా కేటాయించిన విధులు నిర్వర్తించడంలో అలసత్వం ప్రదర్శించిన లైసెన్స్‌డ్ సర్వేయర్ బాలకృష్ణ లైసెన్స్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సస్పెన్షన్ చేశారు. భూముల రీ సర్వేలో భాగంగా మొదటి దశలో జిల్లాలోని 70 గ్రామాల్లో రీ సర్వే చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా, షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్లతో పాటు, ప్రభుత్వ ఆమోదం పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లు భూముల రీ సర్వే ప్రక్రియలో పాల్గొంటున్నారు. గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లి గ్రామంలో భూముల రీ సర్వే కొనసాగుతుండగా, సర్వే కోసం కేటాయించిన లైసెన్స్‌డ్ సర్వేయర్ ఎం.బాలకృష్ణ గత కొన్ని రోజుల నుండి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ భూముల రీ సర్వే ప్రక్రియలో పాల్గొనకుండా, గైర్హాజరు కావడం పట్ల జిల్లా కలెక్టర్ సంబంధిత లైసెన్స్‌డ్ సర్వేయర్ పై చర్యలు తీసుకున్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ బాలకృష్ణ లైసెన్స్ ను సస్పెన్షన్ చేస్తూ ఆదివారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియలో భాగస్వామ్యమైన అధికారులు అందరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.

ఆపదలో ఉన్న మహిళకు ఆపన్నహస్తం మానవత్వాన్ని చాటుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు

- ఖాకీ చొక్కా వెనుక కరుణామయ హృదయం.. పోలీసుల సేవలకు డీజీపీ అభినందనలు

(బుగ్గ కృష్ణమూర్తి ప్రజాతీర్పు ఎల్లారెడ్డిపేట) నవంబర్ 1

ఆపద ఎప్పుడు, ఎవరికీ వస్తుందో తెలియదు.. అలాంటి ఆపద సమయంలో మనిషికి మరో మనిషి అండగా నిలవడమే నిజమైన మానవత్వం. ఇదే మానవీయ విలువలను తమ విధి నిర్వహణలో చాటుకున్నారు ఎల్లారెడ్డిపేట పోలీసులు. ఎల్లారెడ్డిపేట మండలంలోని మొదటి బైపాస్ రోడ్డుపై ఫిట్స్‌తో ఓ మహిళ అకస్మాత్తుగా కుప్పకూలిపోవడాన్ని గమనించిన కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డు శ్రీనివాస్ వెంటనే స్పందించారు. విధి నిర్వహణలో ఉన్నామనే ఆలోచనకే పరిమితం కాకుండా, ఆపదలో ఉన్న మహిళను ఆదుకోవాలనే మానవీయ దృక్పథంతో ఆమెకు ప్రథమ చికిత్స అందించి సకాలంలో సహాయం చేశారు. ఆ సమయంలో వారు చూపిన చొరవ ఒక మహిళకు అండగా నిలవడమే కాకుండా, పోలీసులపై



సమాజానికి ఉన్న నమ్మకాన్ని మరింత పెంచింది. యూనిఫామ్ వెనుక ఉన్న మానవత్వానికి ఈ ఘటన అద్దం పట్టింది. ఈ ఘటనకు సంబంధించిన జిల్లా పోలీస్ శాఖ



అధికారిక సోషల్ మీడియా పోస్టును పరిశీలించిన రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఐపీఎస్, పోలీసుల సేవలను అభినందించారు.



ఎస్ఆర్ఆర్ కళాశాల మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన

- 500 మందికి పైగా నిరుద్యోగుల హాజరు..
- 200 మందికి ఉద్యోగాలు

(జక్కుల శ్రీకాంత్ ప్రజాతీర్పు ప్రతినిధి) నవంబర్ 1:

కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. కళాశాల తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్ (టీఎస్‌కేసీ), కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన రుచిత అసోసియేట్స్ సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ జాబ్‌మేళాలో వివిధ జిల్లాల నుంచి 500 మందికి పైగా నిరుద్యోగులు పాల్గొన్నారు. వీరిలో 200 మందిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేశారు.ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, సోలార్ సిస్టమ్స్ తదితర తయారీ పరిశ్రమల్లో 500కు పైగా ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈ జాబ్‌మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు ఇలాంటి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ విద్యార్హతలకు తగిన ఉద్యోగాలు సాధించి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని సూచించారు. ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన నిర్వాహకులను అభినందించారు.టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ డాక్టర్ బొడ్డు సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఈ జాబ్‌మేళా డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో నిర్వహించినట్లు తెలిపారు. కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ కనపర్తి సుధాకర్ మాట్లాడుతూ, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.రుచిత అసోసియేట్స్ మేనేజింగ్ డైరెక్టర్ వై. రవికుమార్, ప్లేస్‌మెంట్స్ మేనేజర్ వై. జోసెఫ్ రెడ్డి నియామక ప్రక్రియను సమన్వయం చేశారు. ఫటాఫట్ ఫాస్ట్ డెలివరీ యాప్ డైరెక్టర్ సునీల్ రెడ్డి కార్యక్రమానికి స్పాన్సర్‌గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ నితిన్ పాఠక్, రాజయ్య, టీజీసీజీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. సురేందర్ రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ హరజోత్ కౌర్, వేములవాడ శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఏడుపాయల్లో పోటెత్తిన భక్తులు

పాపన్నపేట /మెదక్, నవంబర్ 01(ప్రజా తీర్పు ప్రతినిధి)

తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. సెలవు దినం కావడంతో మెదక్ జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా, కొంగుబంగారంగా కొలిచేవనదుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాలతో ఆలయ ప్రాంగణం భక్తి సందడితో కిక్కిరిసింది. భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఆలయ ఈఓ వీరేశం తెలిపారు

ఫోన్ సిగ్నల్స్ లేక భక్తుల ఇక్కట్లు

ఏడుపాయల ఆలయ ప్రాంగణంలో సెల్‌ఫోన్ సిగ్నల్స్ సరిగా అందకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తమ బంధువులతో మాట్లాడలేక, ఒకరినొకరుకలుసుకోలేక అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ చెల్లింపులపై ఆధారపడిన దుకాణదారులు, కొనుగోలుదారులు లావాదేవీలు నిర్వహించలేక ఇబ్బందులకు గురవుతున్నారు. చిన్నపిల్లలు తప్పిపోయినా, అత్యవసర సమాచారం చేరవేయాలన్నా సిగ్నల్స్ లేక సమస్యలు ఎదురవుతున్నాయి ఈసమస్యను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని, వారి సహకారంతో త్వరలో సెల్‌ఫోన్ టవర్లు లేదా ఇతర సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఈఓ వీరేశం వెల్లడించారు.శాశ్వత వాహన పార్కింగ్ ఏర్పాటు చేయాలి. ఏడుపాయల వనదుర్గామాత దర్శనానికి కార్లు, బస్సులు, ట్రాక్టర్లు, ఆటోలతో పాటు వివిధ వాహనాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. అయితే సరైన శాశ్వత పార్కింగ్ స్థలం లేకపోవడంతో వాహనాలనురోడ్లపైనే నిలిపివేస్తున్నారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటమే కాకుండా భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని శాశ్వత పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారుపోలీసు, ఆలయ అధికారులు సమన్వయంతో పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

తుపానుపై ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

- రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలన్నారు
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్, నవంబర్ 01,(ప్రజా తీర్పు ప్రతినిధి):



అర్నబ్ తుపాను ప్రభావంతో వర్షాలు పడుతున్న నేపథ్యంలో రైతులు,అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ పంటల నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేస్తూ కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం తుఫాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు పడుతున్న నేపథ్యంలో. అప్రమత్తత కొనసాగించాలని సూచించారు. రైతులను ముందుగానే అప్రమత్తం చేసి పంట రక్షణ చర్యలపై వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు అందించాలన్నారు. రైతులు వరి కోతలను వాయిదా వేసుకోవాలని సూచించారు పంటలు చేతికి వచ్చిన వరి ధాన్యాన్ని సంరక్షించుకోవాలని వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిస్తో రక్షించుకోవాలన్నారు అత్యవసర పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.



ఢిల్లీలో మంత్రిని కలిసిన మర్రి...

(బుగ్గ కృష్ణమూర్తి, ప్రజా తీర్పు ఎల్లారెడ్డిపేట) నవంబర్ 1

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రిశ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఢిల్లీలోని శబరి గెస్ట్ హౌస్ లో కలిశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సర్ ప్రక్రియ, బిజెపి ఓట్ల చోరీ ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వగా ఎల్లారెడ్డిపేట నుండి మర్రి శ్రీనివాస్ రెడ్డి, గూడ విజయ రెడ్డి తదితరులు ఢిల్లీలో జరిగే ధర్నా కార్యక్రమానికి వెళ్లారు. ఈ సందర్భంలోనే కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శబరి గెస్ట్ హౌస్ లో ఉండగా కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి మంత్రి తుమ్మలను కలిసి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా తాను సుదీర్ఘకాలం నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నాని తనకు రాచర్ల తిమ్మాపూర్ సింగిల్ విండో చైర్మన్ గా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సర్ ప్రక్రియను అడ్డం పె ప్రభుత్వానికి అనుకూలంగా ఓట్ల చోరికి పాల్పడుతున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనేరాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ,నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగే ఇండియా కూటమి నిరసన ర్యాలీని విజయవంతం చేసేందుకు రాజన్న సిరిసిల్ల లో ఛలో ఢిల్లీ బస్సు యాత్రను డీసీసీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ జెండా ఊపి, శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల అధ్యక్షులు గజ్జెల రాజు, వీర్ణపెల్లి మండల అధ్యక్షులు సంతోష్, బోయినపల్లి మండల అధ్యక్షులు సూవీన్, సెస్ డైరెక్టర్ సుధాకర్, తంగళ్ళపల్లి ఎస్సీసెల్ మండలం అధ్యక్షులు నాగరాజు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడుమర్రి శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు దుద్దెడ భాను, మాజీ ఏఎంసి చెర్మెన్ రాములు నాయక్ తదితరులు పాల్గొని సుమారు 40మందికి పైగా ఢిల్లీకి బస్సులో బయలుదేరారు.

ఎస్ఐ సృజన్ కుమార్ కౌన్సెలింగ్‌తో ఒక్కటైన దంపతులు

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



పాలకుర్తి మండలం కుటుంబ కలహాలతో కొంతకాలంగా దూరంగా ఉంటున్న భార్యాభర్తలు పోలీసుల జోక్యంతో తిరిగి ఒక్కటయ్యారు. ఇరువురికి, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబ సమస్యను పరిష్కరించేందుకు పాలకుర్తి ఎస్సై సృజన్ కుమార్ చొరవ తీసుకున్నారు. పాలకుర్తి మండలం శాతపురం గ్రామానికి చెందిన గన్న అరవింద్, దివ్య దంపతుల మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో ఎస్సై ఇరువురితో మాట్లాడి కౌన్సెలింగ్ నిర్వహించారు. సమస్య పరిష్కారంలో భాగంగా భార్యాభర్తలతో పాటు వారి తల్లిదండ్రులకు కూడా ప్రత్యేకంగా సూచనలు చేశారు. పెద్దమనుషుల సమక్షంలో జరిగిన చర్చల అనంతరం ఇకపై పరస్పర అవగాహనతో కలిసిమెలిసి జీవిస్తామని అరవింద్, దివ్య పోలీసులకు రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. దీంతో ఎస్సై సమక్షంలో ఇరువురిని కలిపి కాపురానికి పంపించారు. కుటుంబ సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న ఎస్సై సృజన్ కుమార్‌కు సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎడవెల్లి సోమా చందర్, మండల అధికార ప్రతినిధి పశులాది అశోక్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.


ఇంటింటికీ వెళ్లి నేరాల నివారణపై పోలీసుల అవగాహన

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో



సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు పిల్లలు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ సూచించారు. ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడం, నేరాల నివారణలో ప్రజలను భాగస్వాములను చేయడమే లక్ష్యంగా హనుమకొండ పోలీసులు రెడ్డి కాలనీలో ఇంటింటికీ వెళ్లి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ బ్లూ కోల్ట్స్ సిబ్బందితో కలిసి కాలనీలోని పలు ఇళ్లను సందర్శించి స్థానికులతో మాట్లాడారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులు, నకిలీ ఆన్‌లైన్ ఆఫర్లను నమ్మి మోసపోవద్దని ఇన్‌స్పెక్టర్ సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించకూడదని తెలిపారు. సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పిల్లల స్నేహితులు, అలవాట్లు, రోజువారీ కార్యకలాపాలను గమనిస్తూ వారితో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను చిన్న వయసు నుంచే వివరించి, సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరించడం, ఇళ్ల వద్ద అనుమానాస్పద కదలికలు కనిపించడం, తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని ఎవరైనా తిరగడం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నేరాల నివారణలో పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని ఇన్‌స్పెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరిస్తే నేరాల నియంత్రణకు మరింత అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

సాయి శ్రీజ-మహేష్ నిశ్చితార్థ వేడుకలో పాల్గొని నూతన జంటను ఆశీర్వదించిన పుట్ట మధూకర్ దంపతులు



మంథని, నవంబర్ 01 (ప్రజాతీర్పు)

మంథని పట్టణంలోని పోచమ్మవాడలో ఉన్న మహాలక్ష్మి గార్డెన్‌లో బుద్ధారి రాజాబాపు--రాణి దంపతుల పుత్రిక సాయి శ్రీజ, మహేష్‌ల నిశ్చితార్థ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధూకర్, శైలజ దంపతులు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. సాయి శ్రీజ--మహేష్‌లు భవిష్యత్తులో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

నవంబర్ 5న కరీంనగర్‌కు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్

- గాంధీబొమ్మ నుంచి కమాన్ వరకు మహా పాదయాత్ర.. 50 వేల మందితో జన సమీకరణకు బండి సంజయ్ కార్యాచరణ
- కరీంనగర్ నేతలతో కేంద్ర మంత్రి సన్నాహక సమావేశం



(జక్కుల శ్రీకాంత్ ప్రజా తీర్పు ప్రతినిధి) నవంబర్ 1

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఈ నెల 5న కరీంనగర్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నగరంలో భారీ మహా పాదయాత్ర నిర్వహించేందుకు బీజేపీ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది. గాంధీబొమ్మ నుంచి వైశ్యాభవన్, టవర్ సర్కిల్, శాస్త్రీ రోడ్డు మీదుగా కమాన్ వరకు పాదయాత్ర కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి సుమారు 50 వేల మందిని సమీకరించేలా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కార్యాచరణ రూపొందించారు.ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ నగర నాయకులు, ప్రజాప్రతినిధులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. డివిజన్ల వారీగా ఇన్‌చార్జీలను నియమించుకొని, ఫ్లెక్సీలు, హోర్డింగులతో పాటు మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. స్థానిక ప్రజలు, సామాన్యులను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేయాలని, ప్రతి నాయకుడు తన పరిధిలో కార్యకర్తలను సమీకరించాలని కోరారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. "ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం.. అరాచకాన్ని తరిమికొడదాం" అనే నినాదంతో దేశవ్యాప్తంగా 40 ప్రాంతాల్లో భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ, మరణించినవారు, డూప్లికేట్ ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఆచూకీ లేనివారి పేర్లను తొలగించకూడదా అని మీ ప్రశ్నించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లను తొలగించడం అవసరమని పేర్కొన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచేందుకు కాంగ్రెస్ విదేశీ శక్తులతో కలిసి కుట్రలు చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళనపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను రాజకీయ కుట్రగా అభివర్ణించారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడమే ర్యాలీల ప్రధాన ఉద్దేశమని, తెలంగాణలో హైదరాబాద్‌తో పాటు కరీంనగర్‌లోనూ భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అవినీతి, అక్రమ వసూళ్లకు దూరంగా ఉండాలని బండి సంజయ్ స్పష్టం చేశారు. అనుమతులు, భూముల వ్యవహారాల్లో ఎవరిపైనా ఆరోపణలు వచ్చినా ఉపేక్షించేది లేదన్నారు. కార్పొరేటర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిజాయితీగా పనిచేయాలని, వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేయడం, ఎవరినైనా డబ్బులు డిమాండ్ చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు.ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన నాయకులు ఇంటికే పరిమితం కాకూడదని, గెలిచినవారు సైతం నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ తనకు ఏమిచ్చిందని ప్రశ్నించే బదులు, పార్టీ కోసం తామేం చేస్తున్నామో ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు.కరీంనగర్ నగరంలో పార్టీ కార్యక్రమాలకు ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలు, మండలాలు, డివిజన్ల స్థాయిలో నాయకులు చురుగ్గా పనిచేస్తేనే పార్టీ మరింత బలోపేతమవుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మాజీ మేయర్ డి. శంకర్, బాస సత్యనారాయణ, నల్లాల ఓదెలు, కోమల ఆంజనేయులు, గుజ్జ శ్రీను, రమేష్, బోయినిపల్లి ప్రవీణ్ రావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా 402వ వారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల

- రిజర్వేషన్లు అనుభవిస్తూ కూడా అంబేద్కర్ ను విస్మరిస్తున్నారు.
- అంబేద్కర్ను విమర్శిస్తే పుట్టగతులు ఉండవు జాగ్రత్త.
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య.

మేడిపల్లి, నవంబర్ 1.(ప్రజాతీర్పు)



మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 402వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు, బిజెపి నాయకులు బజ్జురి శ్రీనివాస్ గుప్తా, బోడుప్పల్ ఫెడరేషన్ అధ్యక్షుడు అబ్రహం లింకన్ తదితరులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించి నివాళులర్పించారు. అనంతరం సాయి బండారి జన్మదినం సందర్భంగా ఆయనను సభ్యులు ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల పుణ్యమా అని ఉన్నత ఉద్యోగాలు, అత్యున్నత పదవులు అనుభవిస్తూ వారంలో కనీసం ఒక్క రోజైనా అంబేద్కర్ ను స్మరించుకునే తీరిక లేదని, పైగా అంబేద్కర్ ఆశయాల కార్యక్రమాలను నిర్వహిస్తున్న వారిపై చులకనగా మాట్లాడడం సిగ్గుచేటని, భవిష్యత్తులో అలాంటి వారికి పుట్టగతులు ఉండవని నత్తి మైసయ్య హెచ్చరించారు. ఉన్నత స్థానాల్లో ఉన్న దళిత, బహుజనులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నిత్యం స్మరించుకుంటూ ఆయన ఆశయాల కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య, గరుగుల యాకయ్య,, బండారి సాయి, రాపోలు వెంకటేష్, రామకృష్ణ, , చిల్ల అంజయ్య, జి శ్రీనివాస్, రమణ తదితరులు పాల్గొన్నారు.



పట్టభద్రులారా.. ఓటు నమోదు చేసుకోండి.

- ప్రజాస్వామ్య బలోపేతానికి పట్టభద్రులు సిద్ధం కావాలి.
- నవంబర్ 6 లోగా పట్టభద్రుల ఓటర్ నమోదు పూర్తి చేయండి
- ప్రజాస్వామ్య పరిరక్షణలో పట్టభద్రుల పాత్ర కీలకం – డా. రాపోలు రాములు.

మేడిపల్లి, నవంబర్ 01 (ప్రజాతీర్పు):

హైదరాబాద్--మహబూబ్‌నగర్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియలో అర్హులైన పట్టభద్రులందరూ భాగస్వాములు కావాలనే లక్ష్యంతో బోడుప్పల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బోడుప్పల్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని ఫెడరేషన్ చైర్మన్ డా. రాపోలు రాములు, మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6వ తేదీ చివరి గడువు కావడంతో బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దాన గళ్ళ యాదగిరి, చీరాల నరసింహ, కొత్త సుశాంత్ గౌడ్,ఫెడరేషన్ సభ్యులు వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రావు,గడ్డం యాదగిరి, అబ్రహం లింకన్, శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

దళితులపై అగ్రవర్ణాల దాడి. నిందితులను రిమాండ్ చేయాలి.. మాంకాల యాదగిరి

నర్సంపేట నవంబర్ 1 ప్రజా తీర్పు ప్రతినిధి



అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఉ డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.మాలమహానాడు జిల్లా అధ్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ నాయకులు సాధు నర్సింగరావు. ఈరోజు చెన్నారావ్ పేట మండలం లోని ఉప్పరపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు చెలపాక ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండేల అరుణ్ కుమార్,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ నాయకులు సాధు నర్సింగరావు, బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసి చెన్నారావుపేట మండల నాయకుడు అలువాల శ్రీనివాస్ ముఖ్యఅతిదులుగా పాల్గొని బాధితులను పరామర్శించిన అనంతరం వీరు మాట్లాడుతూ ఇటీవల ఉప్పరపల్లి గ్రామంలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో భాగంగా ఆనవాయితీగా వస్తున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన బొమ్మరి కొమ్మాలు మరియు అనుచరులు యధావిధిగా డప్పు చప్పులతో గ్రామ పెద్దలు చింతకింది అశోక్ ఇంటికి వెళ్లి వారిని తీసుకువస్తుండగా ఇదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన దొనకొండ కర్ణాకర్ రెడ్డి రెండేడ్ల శరత్, భరత్ రెడ్డి మరియు తాటికొండ రాకేష్, చింతకింది దినేష్ అను వీరు డప్పు చప్పుల్లో వాయిస్తున్న కొమ్మలు మరియు అనుచరులను కులం పేరుతో దూషిస్తూ గ్రామ ప్రజలు అందరి సమక్షంలో వారిపై భౌతిక దాడులు చేయడం జరిగింది ఇది పూర్తిగా ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని దీన్ని వీరు పూర్తిగా ఖండించారు అలాగే బాధితులు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా 23వ తారీకు వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పలు సెక్షన్లలో నమోదు కాగా నాటి నుండి నేటి వరకు నిందితులను ఇప్పటివరకు రిమాండ్ చేయకపోవడం చాలా విచారణకరమని అలాగే నర్సంపేటకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే మాధవ రెడ్డి గారు తన సొంత మండలమైన చెన్నారావుపేట మండలంలో ఇలా జరగడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం నాటి నుండి నేటి వరకు బాధితులను మాధవ రెడ్డి పరామర్శించకపోవడం శోచనీయమని స్వాతంత్రం సిద్ధించి 80 సంవత్సరాలు అవుతున్నప్పటికీ దళితులపై వివిధ రకాల వివక్షతలు జరుగుతూనే ఉన్నాయని వీటిని రూపుమాపడానికి అనేక కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ఉప్పరపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక విధంగా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న నిందితులను ఇప్పటివరకు రిమాండ్ చేయకపోవడం అనేది చాలా దుర్మార్గమైన విషయం. ఏది ఏమైనప్పటికీ నర్సంపేట చిన్నారావుపేట పోలీసు ఉన్నతాధికారులకు అలాగే ఎమ్మెల్యే మాధవ రెడ్డి గారికి విజ్ఞప్తి 48 గంటల్లోగా నిందితులను తక్షణమే రిమాండ్ చేయాలి లేని యెడల బాధితుల పక్షాన కుల సంఘాలు ప్రజాసంఘాలు అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వ్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం చెన్నారావుపేట మండల అధ్యక్షుడు మంచాల హరీష్, ప్రధాన కార్యదర్శి మేకల చందు, మండల నాయకులు ఒంటరి రాములు, బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ చెన్నారావుపేట మండలం ఉపాధ్యక్షులు మంతెన బాబు, ప్రధాన కార్యదర్శి పసునూరి స్వామియేల్ నాయకులు చిలపాక రాకేష బొమ్మల రవీందర్ బరపట్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నెల రోజుల్లో 20 వేల మందికి పైగా విద్యార్థులకు అల్పాహారం

- 29,183 మందికి విస్తరించనున్న మెదక్ కిచెన్ సేవలు

(వంజరపు ఎల్లం ప్రజా ప్రతినిధి మాసాయిపేట) నవంబర్ 1



జిల్లాలో అమలు అవుతున్న బ్రేక్ఫాస్ట్ వళ్ళ పిల్లలు అందరూ కూడా బడికి వస్తున్నారు.ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాము.క్వాలిటీ గా ఫుడ్ సప్లై అవుతుంది అని పేరెంట్స్ నుండి కూడా ప్రశంసలు వస్తున్నాయి హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా నిర్వాహకులు తెలిపారు

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల బ్రేక్‌ఫాస్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా మెదక్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెప్టెంబర్ 26, 2026న ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఈ కిచెన్‌ను ప్రారంభించారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా అమలు భాగస్వామిగా వ్యవహరిస్తున్న ఈ కిచెన్ విజయవంతంగా నెల రోజుల సేవలను పూర్తి చేసుకుంది. ప్రస్తుతం మెదక్, హవేలీ ఘన్‌పూర్, ఎల్దుర్తి, రామాయంపేట, పాపన్నపేట ఐదు మండలాల్లోని 238 ప్రభుత్వ పాఠశాలలు, 5 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న మొత్తం 20,451 మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందిస్తున్నారు. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని మొత్తం 11 మండలాల్లోని 395 పాఠశాలలు, 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు విస్తరించనున్నారు. తద్వారా మొత్తం 29,183 మంది విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం తొలుత ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా కొడంగల్‌లో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. అనంతరం మధిర, మంథని, మంచిర్యాల, కరీంనగర్, మెదక్ తదితర ప్రాంతాలకు విస్తరించింది. విద్యార్థులకు సమతుల్యమైన పోషకాహారం అందించేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (చీ×చీ) సహకారంతో అల్పాహార మెనూను రూపొందించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడంతోపాటు హరే రామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అత్యంత నాణ్యతతో కూడిన బ్రేక్ ఫాస్ట్ అందించడం జరుగుతుందని దీని ద్వారా విద్యార్థులు హాజరు శాతం మెరుగుపడిందని ఉత్సాహవంతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసిస్తున్నారని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు వివిధ రకాల అల్పాహారంతో పాటు విద్యార్థులకు రోజు విడిచి రోజు వేడి పాలను కూడా అందిస్తున్నారు.విద్యార్థులు ఉదయం ఆకలితో పాఠశాలలకు రాకుండా, పోషకాహారంతో కూడిన అల్పాహారం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, పాఠశాల హాజరు మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా నిర్వాహకులు తెలిపారు.

సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ కన్నుమూత.. మంథని ప్రెస్ క్లబ్ లో విషాద ఛాయలు

మంథని, నవంబర్ 01 (ప్రజాతీర్పు)



మంథని ప్రెస్ క్లబ్ సీనియర్ సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ (47) అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆయన మరణంతో మంథని జర్నలిస్ట్ వర్గంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రామ్ కుమార్ విద్యార్థి దశ నుంచే అనేక సామాజిక ఉద్యమాల్లో కీలకంగా పనిచేశారు. అనంతరం సుదీర్ఘ కాలం పాటు మంథని కేంద్రంగా జర్నలిస్ట్ గా వివిధ దినపత్రికల్లో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం చొరవ చూపారు. పేద ప్రజల గొంతుకగా, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలను తెలియజేయడంలో ఆయన ముందుండేవారు. సామాజిక స్పృహ, నిజాయితీ, నిర్భయ జర్నలిజం ఆయన ప్రత్యేకత. మంథనిలో జరిగిన అనేక ఉద్యమాల్లో, ప్రజా సమస్యల పోరాటాల్లో ఆయన క్రియాశీల పాత్ర పోషించారు. ఆయన మృతి పట్ల మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్, ఉపాధ్యక్షులు బర్ల సంపత్, ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, సహాయ కార్యదర్శి గంధం అంజి బాబు, కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్ట్ లు కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్, అంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాపు, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, ఓజ్జుల శ్రీనివాస్, లింగాల సురేష్, దొరగోర్ల రవీందర్, కేసారపు రవి, బండారి సమ్మయ్య సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ క్రీడకు ఎంతో ఆదరణ

- రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలి
- మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది
- సూర్యాపేటలో జిల్లా సబ్ జూనియర్ బాలుర కబడ్డీ సెలక్షన్స్

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) నవంబర్ 1



సూర్యాపేట: గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ క్రీడకు ఎనలేని ఆదరణ ఉందని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సబ్ జూనియర్ బాలుర కబడ్డీ సెలక్షన్స్ ను నిర్వహించారు. ఈ ఎంపికలను కౌన్సిలర్ కొణతం రాజేష్ రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు.ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు.ఎంపికైన క్రీడాకారులు నవంబర్ 12 నుంచి 14 వరకు వికారాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ కబడ్డీ టోర్నమెంటులో పాల్గొంటారని తెలిపారు.విద్యార్థులు క్రీడలతో పాటు విద్యలో రాణించాలని అన్నారు.క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు స్నేహభావం పెంపొందుతుందని అన్నారు.రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే జిల్లా టీం కొరకు 25 మంది క్రీడాకారులను ప్రత్యేక క్యాంపుకు ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అల్లం ప్రభాకర్ రెడ్డి, నామా నరసింహారావు, చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు ఎస్ కె.ఇమామ్,రవీందర్ రెడ్డి, రమేష్ బాబు, ఇంద్రారెడ్డి, కోటి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ తెలంగాణ భవన్లో కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి **ప్రజాతీర్పు ప్రతినిధి -న్యూ డిల్లీ**



మహిళా పోలీసుల ఆరోగ్యం, సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

- భీమారంలో 360 మంది మహిళా పోలీసులతో ఆత్మీయ సమ్మేళనం

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

పోలీస్ విధులతో పాటు కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తున్న మహిళా పోలీసుల ఆరోగ్యం, సంక్షేమం, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మహిళా పోలీసుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

శనివారం భీమారంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలో హోంగార్డుల నుంచి ఉన్నతాధికారుల వరకు సుమారు 360 మంది మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలు, వృత్తిపరమైన విధులను సమన్వయం చేసుకుంటూ మహిళా పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. మహిళా సిబ్బందిలో ఐక్యతను పెంపొందించడంతో పాటు వారి ఆరోగ్యం, సంక్షేమంపై అవగాహన కల్పించడమే ఈ సమ్మేళనం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గైనకాలజిస్ట్ డాక్టర్ రాధిక మహిళలు ఎదుర్కొనే ఆరోగ్య, కుటుంబ, వృత్తిపరమైన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. న్యూట్రిషనిస్ట్ శ్రీలత సమతుల్య పౌష్టికాహారం తీసుకోవడం, వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని వివరించారు. సైకాలజిస్ట్ ప్రొఫెసర్ రాధా మాట్లాడుతూ విధి నిర్వహణ, కుటుంబ బాధ్యతల కారణంగా ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. భావోద్వేగ నియంత్రణ, సానుకూల ఆలోచనలు, తగిన విశ్రాంతి, కుటుంబ సభ్యులు, సహచరుల సహకారం మానసిక ప్రశాంతతకు దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఇన్‌స్పెక్టర్లు సువర్ణ, సుజాత, ఎస్సైలు కిరణ్మయి, శ్రావణి, లలిత, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



సుబేదారి నుంచి భీమారంకు మారిన హనుమకొండ మహిళా పోలీస్ స్టేషన్

- ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభం.
- మహిళల భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత
- అదనపు డీసీపీ బాలస్వామి

ప్రజాతీర్పు, తెలంగాణ స్టేట్ క్రైమ్ బ్యూరో

మహిళల భద్రత, హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో కృషి చేయాలని అదనపు డీసీపీ (క్రైమ్స్) బాలస్వామి అన్నారు.హనుమకొండ మహిళా పోలీస్ స్టేషన్‌తో పాటు, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను, అదనపు డీసీపీ బాలస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా, అదనపు డీసీపీ మాట్లాడుతూ, గృహహింస, వేధింపులు, కుటుంబ సమస్యలతో బాధపడుతున్న మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. బాధితులకు అవసరమైన రక్షణ, కౌన్సిలింగ్, వైద్య, న్యాయ సహాయం అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. క్రైమ్ ఏసీపీ సదయ్య మాట్లాడుతూ, మహిళా పోలీస్ స్టేషన్, ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా మహిళలకు సత్వర సహాయం అందిస్తామని తెలిపారు.సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ మాట్లాడుతూ, గత 15 ఏళ్లుగా నిర్వహిస్తున్న మహిళా సహాయక కేంద్రం ద్వారా ఇప్పటివరకు సుమారు 28 వేల మంది మహిళలకు వారి సమస్యల పరిష్కారానికి సేవలందించినట్లు తెలిపారు. అవసరమైన వారికి కౌన్సిలింగ్‌తో పాటు వైద్య, న్యాయ సహాయం, తాత్కాలిక ఆశ్రయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ పులి రమేష్, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో జరుగుతున్న ఆర్థిక మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కొత్త సభ్యులను చేర్పిస్తే భారీ కమిషన్లు వస్తాయనే ఆశతో మోసపోవద్దు.
- ప్రజల కష్టార్జిత సంపాదనను కాపాడుకోవాలి -- ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్.

(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) నవంబర్ 1

సూర్యాపేట జిల్లా ప్రజలు మల్టీ లెవల్ మార్కెటింగ్ చైన్ మార్కెటింగ్ పేరుతో జరుగుతున్న ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ సూచించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో, సరైన వివరాలు తెలుసుకోకుండా ఇలాంటి పథకాలలో పెట్టుబడులు పెట్టి కష్టార్జిత సంపాదనను కోల్పోవద్దని హెచ్చరించారు. జిల్లాలో కొంతమంది వ్యక్తులు ఎలక్ట్రిక్ బైక్‌లు, మాగ్నెటిక్ పరుపులు, మ్యాజిక్ వాటర్ బాటిళ్లు, మ్యాజిక్ రిస్ట్ బ్యాండ్లు, టూ వీలర్లు, ఫోర్ వీలర్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు తదితర వస్తువుల పేరుతో మల్టీ లెవల్ మార్కెటింగ్ విధానాన్ని ఉపయోగించుకుని ప్రజలను ఆకర్షిస్తున్నట్లు పోలీస్ శాఖ దృష్టికి వచ్చిందని తెలిపారు. వస్తువుల అసలు మార్కెట్ విలువ కంటే అధిక ధరలకు విక్రయిస్తూ, వాటిని కొనుగోలు చేస్తే సంస్థలో సభ్యత్వం కల్పిస్తామని, అనంతరం మరో ముగ్గురు కొత్త సభ్యులను చేర్పిస్తే భారీ మొత్తంలో కమిషన్లు వస్తాయని ప్రచారం చేస్తూ ప్రజలను ఆకర్షిస్తున్నారని పేర్కొన్నారు. మరింత మందిని చేర్పించిన కొద్దీ ఆదాయం పెరుగుతుందని నమ్మబలుకుతున్నారని తెలిపారు. ప్రారంభంలో కొంతమందికి కమిషన్లు చెల్లించి నమ్మకం కలిగించి, మరింత ఎక్కువ మంది నుంచి డబ్బులు వసూలు చేసిన అనంతరం చెల్లింపులు నిలిపివేయడం, కార్యాలయాలు మూసివేసి నిర్వాహకులు అందుబాటులో లేకుండా పోవడం వంటి పరిణామాలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని ఎస్పీ హెచ్చరించారు. కొన్ని సంస్థలు ప్రారంభం కాకముందే తమ సంస్థ త్వరలో ప్రారంభమవుతుందని, ముందుగా సభ్యత్వం లేదా డిపాజిట్ చెల్లిస్తే భవిష్యత్తులో భారీ కమిషన్లు వస్తాయని ప్రచారం చేస్తూ డబ్బులు సేకరిస్తున్నట్లు కూడా సమాచారం ఉందని తెలిపారు.



ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

1. కొత్త సభ్యులను చేర్పిస్తే భారీ కమిషన్లు వస్తాయని చెప్పే చైన్ మార్కెటింగ్ పథకాలను నమ్మవద్దు. 2. వస్తువుల అసలు మార్కెట్ విలువను తెలుసుకోకుండా అధిక ధరలకు కొనుగోలు చేయవద్దు.
3. సంస్థ రిజిస్ట్రేషన్, చట్టబద్ధమైన అనుమతులు, వ్యాపార విధానం, చెల్లింపుల నిబంధనలను పూర్తిగా పరిశీలించాలి.
4. అధిక లాభాల ఆశతో అప్పులు చేసి లేదా ఆస్తులు విక్రయించి పెట్టుబడులు పెట్టవద్దు.
5. సోషల్ మీడియా ప్రకటనలు, ప్రచార వీడియోలు, ఆకర్షణీయమైన హామీలను గుడ్డిగా నమ్మవద్దు.
6. ఇతర కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను కూడా ఇలాంటి అనుమానాస్పద పథకాలలో చేర్పించవద్దు.

మల్టీ లెవల్ మార్కెటింగ్ పేరుతో నిర్వహించే ప్రతి వ్యాపారం చట్టవిరుద్ధం కాదని, అయితే వాస్తవ ఉత్పత్తుల విక్రయాల కంటే కొత్త సభ్యులను చేర్పించడం, వారి నుంచి డబ్బులు వసూలు చేయడం ప్రధాన ఆదాయ మార్గంగా ఉన్న పథకాల పట్ల ప్రత్యేక అప్రమత్తత అవసరమని ఎస్పీ స్పష్టం చేశారు.

మోసపోయిన బాధితులు ఫిర్యాదు చేయాలి:

ఇప్పటికే ఇలాంటి పథకాలలో డబ్బులు చెల్లించి మోసపోయిన వారు ఏమాత్రం భయపడకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. సభ్యత్వ రసీదులు, బ్యాంకు లావాదేవీల వివరాలు, వాట్సాప్ సందేశాలు, ప్రచార వీడియోలు, ఇతర ఆధారాలను పోలీసులకు అందించాలని కోరారు. ఇలాంటి సంస్థల నిర్వాహకులు లేదా అనుమానాస్పద కార్యకలాపాల గురించి సమాచారం తెలిసిన వారు కూడా పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ తరహా కార్యకలాపాలపై పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో విచారణ చేపడుతోందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ప్రజల ఆర్థిక భద్రతే పోలీస్ శాఖ లక్ష్యం. ప్రజల అప్రమత్తతే ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట. సులభంగా డబ్బు సంపాదించవచ్చనే అత్యాశకు లోనుకాకుండా, మీతో పాటు ఇతరులు కూడా మోసపోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.



మీ గ్రాట్యుటీ ఎంతో తెలుసా?

వరుసగా ఐదేండ్లు (కొన్ని పరిస్థితుల్లో, ఆయా రంగాల్లో ఈ కాలపరిమితికి మార్పులుంటాయి) ఒకే సంస్థలో పనిచేసిన రెగ్యులర్/శాశ్వత ఉద్యోగులు రాజీనామా చేసో లేక రిటైరై వెళ్తున్నప్పుడో లేదా మరే ఇతర కారణాల చేతనో సంస్థను వీడాల్సి వచ్చినప్పుడు గ్రాట్యుటీ పొందే వీలున్నది. అయితే ఈ గ్రాట్యుటీ ఎంత వస్తుంది? దాని గణనకు కంపెనీలు అనుసరించే విధానం ఏమిటి? అనేది చాలా తక్కువ మందికే తెలుసు. నిజానికి ఐదేండ్లలోపే సర్వీసు ఉన్నప్పటికీ దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై అంగవైకల్యం ఏర్పడ్డా, లేదా చనిపోయినా గ్రాట్యుటీకి అర్హులే. అలాగే ఫిక్స్‌డ్-టర్మ్ ఎంప్లాయీస్ (వివిధ ప్రాజెక్టుల కోసం నిర్ణీత కాలపరిమితికిగాను నియమించుకునే ఉద్యోగులు)కు ఏడాది పనిచేసినా ప్రో-రాట ప్రాతిపదికన గ్రాట్యుటీకి అర్హత ఉంటుందని కొత్త చట్టాలు చెప్తున్నాయి. ఇక ఈ గ్రాట్యుటీ లెక్కింపు విషయానికొస్తే.. ఉదాహరణకు ఓ కంపెనీలో పనిచేస్తున్న ప్రణయ్‌కి అక్కడ పదేండ్ల అనుభవం ఉన్నది. ఆయన చివరిసారిగా అందుకున్న నెలవారీ వేతనంలో బేసిక్ పే, డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) (వర్తిస్తే రిటైనింగ్ అలవెన్స్-ఆర్ఏ) కలిపి రూ.30,000గా ఉన్నది. అప్పుడు గ్రాట్యుటీ రూ.1,73,076 వస్తుంది. ఇందుకు వర్తించే లెక్క ఏమిటంటే? కంపెనీలో ప్రణయ్‌కున్న అనుభవం (పదేండ్లు-10)తో బేసిక్, డీఏ, ఆర్ఏ (రూ.30,000) మొత్తాన్ని గుణించాలి. ఆ వచ్చిన మొత్తం (రూ.3,00,000)ను 15/26 ఫార్ములాతో మళ్లీ గుణించాలి. అప్పుడు రూ.1,73,076 వస్తుంది. ఇదే పదేండ్ల కాలానికిగాను ప్రణయ్‌కి వచ్చే గ్రాట్యుటీ మొత్తం. ఇలా ఎన్నేండ్లు పనిచేస్తే అన్నేండ్లు, చివరి నెలలో బేసిక్ పే, డీఏ, ఆర్ఏలతో కలిసి గుణించి, ఆ మొత్తాన్ని 15/26తో మళ్లీ గుణిస్తే గ్రాట్యుటీ వచ్చేస్తుంది.



గర్జించిన రిలయన్స్.. రెండో త్రైమాసికంలో రూ.29,550 కోట్లు

- దన్నుగా నిలిచిన రిఫైనింగ్, డిజిటల్ విభాగాలు
- రికార్డుస్థాయి లాభాలను ఆర్జించిన సంస్థ

చమురు నుంచి టెలికాం వరకు సేవలు అందిస్తున్న రిలయన్స్ ఇండస్ట్రీస్ రికార్డుస్థాయి లాభాలను ఆర్జించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.29,550 కోట్ల నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.22,092 కోట్లతో పోలిస్తే 33.8 శాతం వృద్ధిని కనబరిచింది. రిఫైనింగ్ మార్జిన్లు అధికంగా ఉండటం, డిజిటల్ బిజినెస్ అంచనాలకుమించి రాణించడంతో సంస్థ రికార్డు స్థాయి లాభాలను ఆర్జించినట్టు వెల్లడించింది. ప్రతి షేరుకూ రూ.18.88 ఆర్జించినట్టు అయింది. క్రితం ఏడాది ఇది రూ.13.42గా నమోదైనట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. తొలి త్రైమాసికంలో నమోదైన రూ.20,946 కోట్ల లాభంతో పోలిస్తే కూడా రెండంకెల వృద్ధి నమోదైంది. సమీక్షాకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 28 శాతం ఎగబాకి రూ.3,62,269 కోట్లకు చేరుకున్నది. దీంట్లో చమురు నుంచి కెమికల్ వ్యాపారంతో వచ్చిన రూ.2.31 లక్షల కోట్ల ఆదాయంపై రూ.25,203 కోట్ల నికర లాభాన్ని గడించింది. హోర్ముజ్ జలసంధితో సహా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా చమురు సరఫరాలో అంతరాయాలు, రష్యాలోని శుద్ధి మౌలిక సదుపాయాలపై జరిగిన దాడుల కారణంగా చమురు ధరలు మూడు రెట్ల వరకు పెరిగాయి.

నిరాశపరిచిన రిటైల్ వెంచర్

రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థయైన రిలయన్స్ రిటైల్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ నికర లాభం 24.3 శాతం తగ్గి రూ.2,611 కోట్లకు పరిమితమైంది. ఆదాయం 6.4 శాతం ఎగబాకి రూ.91,716 కోట్లకు చేరుకున్నది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అత్యంత అస్థిరమైన, సవాల్‌తో పరిస్థితుల్లోనూ ఓ2సీ వ్యాపారం మెరుగైన పనితీరు కనబరిచిందని రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ తెలిపారు.

జియో లాభం 8,389 కోట్లు

దేశీయ టెలికాం దిగ్గజం జియో అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.8,389 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.7,379 కోట్లతో పోలిస్తే 13.7 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షాకాలంలో కంపెనీ కన్సాలిడేటెడ్ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 11.4 శాతం ఎగబాకి రూ.47,485 కోట్లకు చేరుకున్నది. ఈవారం ప్రారంభంలో స్టాక్ మార్కెట్లో లిస్టైన తర్వాత విడుదలైన తొలి ఆర్థిక ఫలితాలు ఇవే కావడం విశేషం. ప్రస్తుతం జియోకు 54.24 కోట్ల మంది మొబైల్ యూజర్లు ఉన్నారు. ఒక్కో కస్టమర్ నుంచి సరాసరిగా రూ.218.8 ఆదాయాన్ని ఆర్జించింది.



పీఐ పియోక్సాజోన్ క్రిమిసంహారక మందు

దేశంలోనే తొలిసారిగా స్వదేశీ టెక్నాలజీతో అభివృద్ధి చేసిన పురుగుమందు అణువుతో రూపొందించిన పియోక్సాజోన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది పీఐ. దశాబ్దకాలంగా సాగుతున్న స్వదేశీ శాస్త్ర సాంకేతిక ఆవిస్కరణలు దేశీయ రైతుల కోసం కొత్త పంట సంరక్షణ పరిష్కారంగా రూపుదిద్దుకున్నాయి. వరి పంటలో పసుపు కాండంలో తొలిచే పురుగు, మొక్కజొన్నలో లద్ధె పురుగు, శనగ పంటలో కాయ తొలిచే పురుగుపై సమర్థవంతంగా పనిచేస్తున్నదని కంపెనీ వైస్ చైర్‌పర్సన్, ఎండీ మయాంక్ సింఘాల్ తెలిపారు.

పడుతూ.. లేస్తూ పయనం!

క్యూ2 ఆర్థిక ఫలితాలు, గల్ఫ్ వార్‌పై మదుపర్ల దృష్టి



తీవ్ర ఒడిదుడుకుల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్లు గత వారం లాభాల్లోకి వచ్చాయి. అంతకుముందు వారం ముగింపుతో పోల్చితే బాంబే స్టాక్ ఎక్సేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,335.70 పాయింట్లు లేదా 1.82 శాతం పెరిగి 74,459.53 వద్ద నిలిచింది. నేషనల్ స్టాక్ ఎక్సేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 453.10 పాయింట్లు లేదా 2 శాతం పుంజుకొని 23,053.10 దగ్గర ఆగింది. బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు కలిసొచ్చాయి. అయితే ఈ వారం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) ద్వితీయ త్రైమాసికానికి (క్యూ2 లేదా జూలై-సెప్టెంబర్)గాను వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు కీలకమని చెప్పవచ్చు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగితే సూచీలు నష్టాల వైపునకు, తగ్గితే లాభాలను సంతరించుకోవచ్చు. ఇక అమెరికా మార్కెట్లను కృత్రిమ మేధస్సు (ఏఐ) భయాలు వెంటాడుతున్న నేపథ్యంలో ఆ ప్రభావం ఇక్కడా కనిపించేందుకు ఆస్కారం ఉన్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దుందుడుకు నిర్ణయాలు, మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలూ ప్రధానమే. అలాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, విదేశీ మదుపర్ల పెట్టుబడులు, అంతర్జాతీయ మార్కెట్ల తీరుతెన్నులు, ఎల్ నినో సంబంధిత సమాచారం కూడా మార్కెట్ కదలికల్ని ప్రభావితం చేయగలవు. ఈ వారం బ్యాంకింగ్, ఫైనాన్స్, ఐటీ, ఆయిల్, రియల్టీ, ఎఫ్ఎంసీజీ షేర్ల కదలికలు మార్కెట్ తీరుతెన్నులను శాసించగలవని మెజారిటీ నిపుణుల అభిప్రాయం. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 22,700 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,500 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 23,300-23,500 పాయింట్ల స్థాయికి వెళ్లవచ్చని కూడా అత్యధిక ఎక్స్‌పర్ట్స్ చెప్తున్నారు.

పాడుపే శ్రీరామరక్ష.. పెరుగుతున్న ధరలు, తగ్గుతున్న ఆదాయంపై నిపుణుల సలహాలేంటి?



ఓవైపు వాతావరణ మార్పులు, మరోవైపు మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు.. సగటు మనిషి జీవనాన్ని సంక్షోభంలోకి నెడుతున్నాయి. మానవ తప్పిదాలతో కొన్ని, ప్రకృతి ప్రకోపాలతో మరికొన్ని.. ధరల పెరుగుదలకు, ఆదాయం తరుగుదలకు దారితీస్తున్నాయి. మరి.. ప్రస్తుత కరువును, విజృంభిస్తున్న ద్రవ్యోల్బణ పరిస్థితులను అధిగమించడం ఎలా? నిపుణులు ఏం చెప్తున్నారు?

నైపుణ్యాలను పెంచుకోండి

కృత్రిమ మేధస్సు (ఏఐ) అన్ని రంగాల్లో వేగంగా విస్తరిస్తున్నది. ఏఐకి పెద్దపీట వేస్తున్న కంపెనీల యాజమాన్యాలు.. మానవ శక్తిని క్రమేణా తగ్గించుకుంటున్నాయి. ఫలితంగా ఉద్యోగ కోతలు పెరుగుతున్నాయి. ఎప్పుడు ఎవరి ఉద్యోగం ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొన్నదంటే ఎంతమాత్రం అతిశయోక్తి కాదు. అందుకే కొత్తగా వస్తున్న నైపుణ్యాలను యువత అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉన్నదని మెజారిటీ పర్సనల్ ఫైనాన్స్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్‌తో జాబ్ సెక్యూరిటీ ఉంటుందని గుర్తుచేస్తున్నారు.

రుణాలతో అవసరాలు తీర్చుకోవద్దు

ఇటీవలికాలంలో చాలామంది తమ కెరియర్ ఒడిదుడుకులతో దూరమైన ఆదాయాన్ని రుణాలతో భర్తీచేసి అవసరాలను తీర్చుకోవడం కనిపిస్తున్నది. కానీ ఈ రకమైన తీరు పీకల్లోతు అప్పుల ఊబిలోకి నెట్టగలదు. అలాగే క్రెడిట్ కార్డ్ ఆఫర్ల జోలికి వెళ్లవద్దు. చెల్లింపులు భారంగా మారే ప్రమాదం ఉన్నది. చేతిలో నగదు ఉంటే అనవసరమైన రుణాలను తీర్చేసుకోవడం మంచిది. ముఖ్యంగా ఈఎంఐలలో కొనేందుకు ఆసక్తి చూపవద్దు. ఇది దుబారాకు దారితీయగలదు. వాహన, గృహ కొనుగోళ్లను ఇప్పటికైతే వాయిదా వేసుకోవడమే మంచిది. లోన్లపై ఆధారపడి అస్సలు కొనవద్దు. పర్సనల్ లోన్లకూ దూరంగానే ఉండండి.

పండుగ సీజన్‌తో జాగ్రత్త

ప్రస్తుతం పండుగ సీజన్ నడుస్తున్నది. ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో ఎక్కడ చూసినా ఆఫర్లే కనిపిస్తున్నాయి. కనుక ఎదైనా కొనాలనిపిస్తే.. అది మీకు ఎంతవరకు ఉపయోగపడుతుంది అనేది ముందుగా ఆలోచించడం ఉత్తమం. లేకుంటే మీ కొనుగోళ్లు మరిన్ని వృథా ఖర్చులకు కారణం కాగలవు. ఉన్నదాంట్లో సర్దుకుపోయి.. అత్యవసరమైతే తప్ప కొత్త వాటి జోలికి వెళ్లకపోవడమే తెలివైన నిర్ణయం. అలాగే ప్రతి చిన్న అవసరం కోసం సూపర్ మార్కెట్ల వైపు పరుగులు తీయకండి. ఇంటి దగ్గర్లోని కిరాణా దుకాణాలకు వెళ్తే పొదుపుగా కావాల్సింది మాత్రమే కొనుక్కోవచ్చు. ఇక వీలుంటే ప్రజా రవాణా సదుపాయాలనే (బస్సులు, రైళ్లు, మెట్రో సర్వీసులు) వాడుకోవాలి. వర్షాభావ పరిస్థితులతో ఆహారోత్పత్తుల రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఆహారాన్ని వృథా చేయవద్దు.

కరూర్ వైశ్యా కొత్త శాఖలు

కరూర్ వైశ్యా బ్యాంక్ (కేవీబీ) దేశవ్యాప్తంగా విస్తరిస్తున్నది. తెలంగాణ సహా నాలుగు రాష్ట్రాల్లో ఒకేరోజు ఎనిమిది కొత్త శాఖలను ప్రారంభించింది. దీంతో దేశంలో మొత్తం ఆ బ్యాంక్ శాఖల సంఖ్య 929కి చేరుకున్నది. తాజాగా తెలంగాణ(2), తమిళనాడు(3), కర్ణాటక(2),యూపీ(1) రాష్ట్రాల్లో శాఖలు పెరిగాయి. రాష్ట్రంలో బాచుపల్లి, తాండూర్‌లో కొత్త శాఖలను బ్యాంక్ అందుబాటులోకి తీసుకొచ్చింది.



ఎస్‌సీఎస్ఎస్@55

రిటైర్మెంట్ అనంతరం వృద్ధులు స్థిరమైన ఆదాయం పొందేలా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న చిన్న మొత్తాల పొదుపు పథకమే సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్). సురక్షిత పెట్టుబడులను ఆశించేవారికి ఇదో చక్కని పథకం. అయితే నిబంధనలకు లోబడి, నిర్దిష్ట అర్హతలుంటే 60 ఏండ్లు వచ్చేదాకా ఆగాల్సిన పనిలేదు. 55 ఏండ్లకే ఈ ఖాతాను తెరుచుకోవచ్చు. ప్రభుత్వ ఉద్యోగులకు ఈ అవకాశం ఉంటుంది. 55-60 ఏండ్ల మధ్య సూపర్‌యాన్యుయేషన్‌పై పదవీ విరమణ పొందినవారు లేదా స్వచ్ఛంద పదవీ విరమణ (వీఆర్ఎస్), ప్రత్యేక వీఆర్ఎస్‌ను తీసుకున్నవారు అర్హులు. అయితే రిటైర్మెంట్ ప్రయోజనాలు అందుకున్న 1 నెలలోపే ఎస్‌సీఎస్ఎస్‌ను తెరువాల్సి ఉంటుంది. అలాగే నిర్దిష్ట షరతులకు లోబడి రక్షణ శాఖలో పనిచేసి దిగిపోయినవారికైతే 50 ఏండ్ల దాటితే స్కీమ్‌ను తీసుకునే వెసులుబాటున్నది. ఇక ఈ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికిగాను ఇందులో పెట్టుబడులపై గరిష్ఠంగా 8.2 శాతం వార్షిక వడ్డీరేటు లభిస్తున్నది. ప్రతి 3 నెలలకోసారి చెల్లింపులుంటాయి. కనీస డిపాజిట్ రూ.1,000. అన్ని ఖాతాల్లో కలిపి రూ.30 లక్షలదాకా పెట్టుబడి పెట్టుకోవచ్చు. పెట్టుబడి పరిమితి 5 ఏండ్లు. మరో 3 ఏండ్లు పెంచుకోవచ్చు. వ్యక్తిగతంగా లేదా భాగస్వామితో కలిసైనా ఖాతాను తెరుచుకోవచ్చు. అర్హులకు ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపులుంటాయి. లేదంటే వారి వ్యక్తిగత ఐటీ స్లాబు ప్రకారం పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. ముందస్తు ఉపసంహరణలపై జరిమానాలుంటాయి.

టాటా చేతికి ఇవెకో.. డీల్ విలువ రూ.36 వేల కోట్లు



దేశీయ ఆటో రంగ దిగ్గజం టాటా మోటర్స్ చేతికి ఇటలీకి చెందిన వాణిజ్య వాహనాల తయారీ సంస్థ ఇవెకో వచ్చింది. శుక్రవారం ఇవెకోలో 89.42 శాతం వాటాను టాటాలు దక్కించుకున్నారు. ఈ డీల్ విలువ దాదాపు 3.43 బిలియన్ యూరో (దేశీయ కరెన్సీలో రూ.36 వేల కోట్లుగా ఉన్నది)లు. 2008లో ఫోర్డ్ నుంచి జేఎల్ఆర్‌ను కొన్న తర్వాత.. టాటా మోటర్స్ జరిపిన అతిపెద్ద డీల్ ఇదే కావడం గమనార్హం. ఇదిలావుంటే ఇవెకో గ్రూప్‌లో 33వేల మంది ఉద్యోగులున్నారు. 16 ఇండస్ట్రియల్ సైట్లు, 22 ఆర్‌అండ్‌డీ సెంటర్లున్నాయి.

బంగారం దిద్దుబాటు

- రూ.3,200 తగ్గిన తులం ధర
- పదినెలల కనిష్ఠానికి పడిపోయిన విలువ

బంగారం ధరలు దిద్దుబాటుకు గురవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొస్తున్నాయి. ప్రస్తుత పండుగ సీజన్ అయినప్పటికీ ధరలు తగ్గుముఖం పట్టడం విశేషం. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర ఏకంగా రూ.3,200 తగ్గి పది నెలల కనిష్ఠ స్థాయిని తాకింది. చివరకు బులియన్ మార్కెట్ ముగిసే సమయానికి తులం బంగారం ధర రూ.1.42 లక్షలకు పడిపోయింది. డిసెంబర్ 26, 2025 తర్వాత బంగారం ధర ఈ స్థాయికి పడిపోవడం ఇదే తొలిసారని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. వరుసగా రెండు రోజుల్లో గోల్డ్ ఏకంగా రూ.4 వేలకు పైగా తగ్గినట్టు అయింది. ఇటు హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 24 క్యారెట్ పదిగ్రాముల గోల్డ్ ధర రూ.3,380 తగ్గి రూ.1.38 లక్షలకు పడిపోయింది. 22 క్యారెట్ ధర కూడా రూ.3 వేలు తగ్గి రూ.1.27 లక్షలకు దిగొచ్చింది.

వెండిది అదే బాట

బంగారంతోపాటు వెండి ధరలు భారీగా పడిపోయాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి



కొనుగోళ్లు అంతంత మాత్రంగానే ఉండటంతో వెండి వెలుగులు తగ్గిపోయాయి. కిలో వెండి ఏకంగా రూ.4,200 తగ్గి రూ.186 లక్షలకు పడిపోయింది. డిసెంబర్ 8, 2025 తర్వాత వెండి ధరలు ఈ స్థాయికి పడిపోవడం కూడా ఇదే తొలిసారి. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.10 వేలు తగ్గి రూ.2 లక్షలకు తగ్గింది. మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ఏకంగా 145.84 డాలర్లు లేదా 4 శాతం తగ్గి 3,875.55 డాలర్లకు పరిమితమైంది. ఈ శుక్రవారం ఏడాది కనిష్ఠ స్థాయికి జారుకున్న ధరలు మరుసటి రోజు మరింత తగ్గాయి. అక్టోబర్ 3, 2025న ఔన్స్ గోల్డ్ రేటు 3,887 డాలర్లుగా నమోదుకాగా, మళ్లీ ఏడాది తర్వాత ఇదే స్థాయికి పడిపోయినట్టు అయ్యాయి. వెండి ధర కూడా 3.04 డాలర్లు లేదా 6 శాతం తగ్గి 49.12 డాలర్లకు పడిపోయింది. గ్లోబల్ మార్కెట్లో గోల్డ్ 3,800 డాలర్ల స్థాయికి పడిపోగా, వెండి 50 డాలర్ల దిగువకు జారుకున్నది. మరోవైపు, గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర గడిచిన ఏడాది కాలంలో 25 శాతానికి పైగా పడిపోయింది. 2026 జనవరిలో 5,600 డాలర్లుగా ఉన్న ఔన్స్ గోల్డ్ ధర ప్రస్తుతం 4 వేల డాలర్ల దిగువకు 3,887కి పడిపోయింది. అంటే సుమారుగా 30 శాతం వరకు పడిపోయినట్టు అయింది.

కివీస్‌దే ముగింపు మురిపెం

- ఆఖరి టీ20లో న్యూజిలాండ్ ఘనవిజయం
- సీఫర్ట్, ఫిలిప్స్ బాదుడు
- బంతితో చేతులెత్తేసిన భారత్
- చివరి మ్యాచ్‌లో ఓడినా సిరీస్ 3-2తో కైవసం





హమిల్టన్: న్యూజిలాండ్ పర్యటనలో టీ20 సిరీస్‌ను భారత్ ఓటమితో ముగించింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లు గెలిచి ముందే సిరీస్ దక్కించుకున్నా తర్వాత జరిగిన రెండు మ్యాచుల్లోనూ ఆతిథ్య జట్టు అనూహ్యంగా పుంజుకుని భారత ఆధిక్యాన్ని 3-2కు తగ్గించింది. ఆదివారం హమిల్టన్‌లో జరిగిన చివరి మ్యాచ్‌లో టీమిండియా నిర్దేశించిన 192 పరుగుల లక్ష్యాన్ని శాంట్నర్ సేన మరో రెండు ఓవర్లు మిగిలుండగానే మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. ఓపెనర్ టిమ్ సీఫర్ట్ (50 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్స్‌లతో 93) వీరబాదుడుకు తోడు సిరీస్‌లో అత్యద్భుతమైన ఫామ్ కనబరిచిన గ్లెన్ ఫిలిప్స్ (38 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 65 నాటౌట్) అజేయ అర్ధశతకంతో మెరుపులు మెరిపించారు. మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. ఇషాన్ కిషన్ (32 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో 61), శ్రేయాస్ అయ్యర్ (23 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 50) హాఫ్ సెంచరీలకు తోడు నమన్ ధీర్ (23 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 33) మెరుపులతో నిర్ణీత ఓవర్లకు 191/8 చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' ఆడమ్ మిల్నే (4/19) నాలుగు వికెట్లతో రాణించాడు. సిరీస్‌లో 341 రన్స్ చేసిన ఫిలిప్స్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు లభించింది. టీ20లు ముగియగా ఈనెల 4 నుంచి వన్డే సిరీస్ మొదలుకానుంది.

సీఫర్ట్ మెరుపులు.. ఫిలిప్స్ ఫినిషింగ్ టచ్

ఈ సిరీస్‌లో 200ం లక్ష్యాలను అవలీలగా ఛేదించిన నేపథ్యంలో 192 పెద్ద కష్టమేమీ కాకపోయినా భారత బౌలర్లు ఏమైనా మాయ చేయకపోతారా? అని ఆశించిన ఇండియా ఫ్యా న్స్‌కు మరోసారి నిరాశే ఎ దురైంది. ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే అర్ష్‌దీప్.. ఫిన్ అలెన్ (2)ను ఔట్ చేసి ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టే యత్నం చేశాడు. ఐదో ఓవర్లో బంతినందుకున్న ప్రిన్స్‌కు డారిల్ మిచెల్ (29) రెండు భారీ సిక్స్‌లతో స్వాగతం పలికాడు. తొలుత 15 బంతుల్లో 14 రన్స్ మాత్రమే చేసిన సీఫర్ట్ ఆ తర్వాత జూలు విదిల్చాడు. 19 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఉండగా అర్ష్‌దీప్ బౌలింగ్‌లో అతడిచ్చిన క్యాచ్‌ను నమన్ ధీర్ జారవిడవడంతో అయ్యర్ సేన అందుకు భారీగానే మూల్యం చెల్లించాల్సి వచ్చింది. భువీ వేసిన ఆరో ఓవర్లో 4, 6, 6, 4తో సీఫర్ట్ గేర్ మార్చాడు. సిరీస్‌లో తొలి మ్యాచ్ ఆడిన వరుణ్ చక్రవర్తి 9వ ఓవర్లో మిచెల్‌ను ఔట్ చేసినా భారత శిబిరంలో ఆనందం లేదు. ఫిలిప్స్‌కు జతకలిసిన సీఫర్ట్ మరింత రెచ్చిపోయాడు. మిచెల్‌తో రెండో వికెట్‌కు 73 రన్స్ జోడించిన అతడు ఫిలిప్స్‌తో మూడో వికెట్‌కు 86 పరుగులు జతచేసి మ్యాచ్‌ను తమ వైపునకు తిప్పుకున్నాడు. నితీశ్ విసిరిన పదో ఓవర్లో సిక్స్‌తో సిరీస్‌లో తొలి హాఫ్ సెంచరీ సాధించిన అతడు.. అర్ష్‌దీప్ బౌలింగ్‌లో బ్యాక్ టు బ్యాక్ బౌండరీలు బాదడంతో 12 ఓవర్లకే కివీస్ 120/2తో గెలుపును దాదాపుగా ఖాయం చేసుకుంది. 16వ ఓవర్లో నితీశ్.. సీఫర్ట్‌ను క్లీన్‌బౌల్డ్ చే సినా అప్పటికే కివీస్ విజయం ఖాయమైంది. ఫిలిప్స్.. 17వ ఓవర్లో 6, 4తో ఈ సిరీస్‌లో నాలుగో అర్ధ శతకాన్ని బాదడమే గాక భువీ బౌలింగ్‌లో రెండు ఫోర్లతో మ్యాచ్‌ను ముగించాడు.

ఆ ఇద్దరే..

ఇషాన్, శ్రేయాస్ మెరుపులు లేకుంటే భారత్ ఆ మాత్రం స్కోరైనా చేయకపోయేది. నిలకడ లేమితో కొనసాగుతున్న సంజూ శాంసన్ (4) మరోసారి సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరగగా అభిషేక్ (1) సైతం నిరాశపరిచాడు. 19/2తో ఉన్న భారత్‌ను ఇషాన్, శ్రేయాస్ ద్వయం ఆదుకుంది. మొదట్నుంచే దూకుడుగా ఆడిన ఈ జోడీ బౌండరీలు, సిక్స్‌లతో అలరించడంతో పర్యాటక జట్టు స్కోరు రాకెట్ వేగాన్ని అందుకుంది. శాంట్నర్ ఓవర్లో ఇషాన్ ఇచ్చిన క్యాచ్‌ను అందుకునే సమయంలో అలెన్ కాలు గ్రౌండ్‌కు తాకిందని తేలడంతో అతడు బతికిపోయాడు. ఈ అవకాశాన్ని వినియోగించుకుంటూ అతడు ఫిఫ్టీ పూర్తిచేశాడు. బ్రేస్‌వెల్ పదో ఓవర్లో అయ్యర్ హ్యాట్రిక్ సిక్స్‌లతో రెచ్చిపోగా ఇషాన్ కూడా 6, 4 కొట్టడంతో పది ఓవర్లకు 111/2తో భారత్ మెరుగ్గానే నిలిచింది.



హర్మన్‌ప్రీత్ హ్యాట్రిక్

చాంపియన్స్ ట్రోఫీలో భారత్ నాలుగో విజయం

జలంధర్: ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో ఓటమన్నదే లేకుండా ఆడుతున్న భారత హాకీ జట్టు ఖాతాలో మరో విజయం. ఇప్పటికే హ్యాట్రిక్ విజయాలతో సెమీస్ బెర్తును ఖాయం చేసుకున్న హర్మన్‌ప్రీత్ సింగ్ సేన.. ఆదివారం లీగ్ దశలో జరిగిన తమ నాలుగో మ్యాచ్‌లో 4-2తో మలేషియాను ఓడించింది. సొంతగడ్డపై కెప్టెన్ హర్మన్‌ప్రీత్ (3, 33, 58వ నిమిషాల్లో) హ్యాట్రిక్ గోల్స్‌తో రెచ్చిపోగా సుఖ్‌జీత్ సింగ్ (43) సూపర్ ఫీల్డ్ గోల్‌తో రాణించాడు. మలేషియా తరఫున అఖీములా (25), సిల్వరిసు (60) చెరో గోల్ కొట్టారు.



దీటుగా బదులిస్తున్న న్యూజిలాండ్-ఏ

స్వదేశంలో భారత్-ఏతో జరుగుతున్న రెండో అనధికారిక టెస్టులో న్యూజిలాండ్-ఏ దీటుగా బదులిస్తోంది. తొలి ఇన్నింగ్స్ ఆడుతున్న ఆ జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి 218/3తో నిలిచింది. 13/3తో కష్టాల్లో పడ్డ ఆ జట్టును మాథ్యూ బోయ్ (107 బ్యాటింగ్) డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్ (80 బ్యాటింగ్) ఆదుకున్నారు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 291/7తో రెండో రోజు ఆట ఆరంభించిన భారత్‌కు కెప్టెన్ జురెల్ (105) సెంచరీ పూర్తిచేసుకున్న కొద్దిసేపటికే ఔటైనా ఆకాశ్ దీప్ (68) రాణించడంతో 346 పరుగులకు ఆలౌటైంది.



సింధు ఖాతాలో హైలో టైటిల్

ఫైనల్‌లో కార్స్‌ఫెల్ట్‌పై ఏకపక్ష విజయం

మెన్స్ విభాగంలో విజేతగా లక్ష్యసేన్

హైలో ఓపెన్ బ్యాడ్మింటన్ 500 టోర్నమెంట్‌లో భారత్‌కు ఒకేరోజు డబుల్ బొనాంజా. మహిళల, పురుషుల సింగిల్స్ టైటిల్స్ భారత షట్లర్లే దక్కించుకున్నారు. విమెన్స్ సింగిల్స్ టైటిల్‌ను పీవీ సింధు నెగ్గితే మెన్స్ కేటగిరీలో లక్ష్యసేన్ విజేతగా నిలిచాడు. ఈ టోర్నీలో రెండో సీడ్‌గా బరిలోకి దిగిన సింధు.. 21-12, 21-14తో డెన్మార్క్ షట్లర్ లినె కార్స్‌ఫెల్ట్‌ను వరుస గేమ్స్‌లో ఓడించి ఈ సీజన్‌లో జపాన్ ఓపెన్ తర్వాత రెండో టైటిల్‌ను తన ఖాతాలో వేసుకుంది. 39 నిమిషాల్లోనే పూర్తి ఏకపక్షంగా సాగిన ఫైనల్‌లో సింధు.. ప్రత్యర్థికి కోలుకునే అవకాశమే ఇవ్వకుండా మ్యాచ్‌ను ముగించింది. తొలి గేమ్‌లో సింధు తనదైన క్రాస్ కోర్టు విన్నర్లతో 8-5తో ఆధిక్యంలోకి వెళ్లింది. డెన్మార్క్ అమ్మాయి ర్యాలీలను పొడిగించేందుకు యత్నించినా ఆమెను నెట్‌వద్దకు తీసుకొచ్చి బోల్తా కొట్టించిన సింధు.. 17-12తో గేమ్‌ను గెలుచుకునేందుకు చేరువైంది. లినె నెట్ వద్ద పదే పదే తప్పులు చేస్తుండటంతో దానిని సద్వినియోగం చేసుకుని తొలి గేమ్‌ను నెగ్గిన ఆమె రెండో గేమ్‌నూ పెద్దగా కష్టపడకుండానే ముగించింది.

లక్ష్యకు తొలి టైటిల్

ఈ సీజన్‌లో వరుస ఓటములతో డీలాపడ్డ లక్ష్యసేన్ హైలో ఓపెన్‌లో సత్తాచాటాడు. మెన్స్ సింగిల్స్ ఫైనల్స్‌లో అతడు 21-17, 21-10తో ప్రపంచ ఆరో నంబర్ షట్లర్ జొనాథన్ క్రిస్టీ (ఇండోనేషియా)ను ఓడించి ఈ ఏడాది తొలి బీడబ్ల్యూఎఫ్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఈ టోర్నీలో సేన్‌కు ఇది రెండో టైటిల్ కావడం విశేషం. తద్వారా హైలో ఓపెన్‌ను రెండుసార్లు గెలుచుకున్న భారత షట్లర్‌గా అతడు రికార్డులకెక్కాడు.



కబడ్డీ జట్లకు టైటిళ్లు

కామన్వెల్త్ చాంపియన్‌షిప్‌లో సత్తాచాటిన భారత్

అహ్మదాబాద్: అరంగేట్ర కామన్వెల్త్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో భారత జట్లు అదరగొట్టాయి. తొలి టోర్నీలోనే భారత పురుషుల, మహిళల జట్లు సంపూర్ణ ఆధిపత్యంతో ప్రత్యర్థులను చిత్తుగా ఓడించి టైటిళ్లు సొంతం చేసుకున్నాయి. మహిళల విభాగంలో ఓటమెరుగకుండా ఫైనల్ చేరిన భారత్.. 35-15తో ఉగాండాను ఓడించి ట్రోఫీని ముద్దాడింది. సాక్షి.. 10 రైడ్లకు వెళ్లి ఏకంగా తొమ్మిది పాయింట్లు పట్టుకొచ్చి టాప్ స్కోరర్‌గా నిలిచింది. అబ్బాయిల విషయానికొస్తే ఫైనల్‌లో భారత్.. 54-20 తో శ్రీలంకను ఓడించింది. హాఫ్ టైమ్ ముగిసేసరికే 30-10 ఆధిక్యంతో మ్యాచ్‌ను సొంతం చేసుకున్న భారత్.. రెండో అర్ధభాగంలోనూ అదే జోరును కొనసాగించి జయకేతనం ఎగురవేసింది. ఆదిత్య షిండే 10 పాయింట్లతో మెరిశాడు.



ఆధిపత్య పోరులో 'వేట్టువం'

సామాజిక సమస్యలను కథావస్తువులుగా ఎంచుకొని వాటిని కమర్షియల్ పంథాలోనే బలంగా ఆవిష్కరిస్తుంటారు తమిళ దర్శకుడు పా.రంజిత్. ఆయన దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'వేట్టువం'. ఆర్య, వి.ఆర్.దినేష్, శోభిత ధూళిపాళ్ల, కలైయరాసన్ ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. వివిధ వర్గాలు, సమూహాల మధ్య అధికారం, ఆధిపత్యం కోసం జరిగే పోరాటం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు సమాచారం. గతం, వర్తమానం, భవిష్యత్తు..మూడు కాలాల్ని అనుసంధానిస్తూ ఈ కథ సాగుతుందని, ఇందులో భారీ యాక్షన్ ఘట్టాలతో పాటు సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తాయని చెబుతున్నారు. పర్యావరణ విధ్వంసం తాలూకు పరిణామాలను కూడా ఈ కథ చర్చిస్తుందని తెలిసింది. ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, రచన-దర్శకత్వం: పా.రంజిత్.



యాక్షన్ మోడ్‌లో డీఎస్పీ ప్రేమ్‌రాజ్

తమిళ అగ్ర హీరో సూర్య పోలీస్ పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'సీన్'. 'ఆవేశం' ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో నజ్రియా నజీమ్ కథానాయికగా నటిస్తున్నది. జ్యోతిక, సూర్య నిర్మిస్తున్న ఈ సినిమా దీపావళి సందర్భంగా ఈ నెల 6న ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎన్వీఆర్ సినిమా రిలీజ్ చేస్తున్నది. ఆదివారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో డీఎస్పీ ప్రేమ్‌రాజ్ పాత్రలో సూర్య కనిపించారు. ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వెళ్లాలనుకుంటాడు ప్రేమ్‌రాజ్. అయితే ఓ ప్రమాదకరమైన క్రిమినల్ కేసు ఆయన్ని తిరిగి రంగంలోకి దిగేలా చేస్తుంది.



వైట్ డ్రెస్‌లో హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ గ్లామర్..

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020